# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కు "స్వచ్ఛ ఆంధ్ర (గ్రామీణ)" రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు లోపలి పేజీలో


ఏలూరు | సంపుటి:01 | సంచిక:115 | శుక్రవారం | ఏప్రిల్ 25, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Eluru, Kadapa, Kakinada, Vijayawada,, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana




## పాలనలో ఏఐ వినియోగించినా మానవీయకోణం ముఖ్యం

**-టెక్నాలజీ వినియోగంతో రియల్‌టైమ్‌లో సేవల డెలివరీ**
**-స్మార్ట్ పాలనకు ప్రాధాన్యత... త్వరలో భారీ డేటా లేక్ ఏర్పాటు**
**ఏఐ వర్క్‌షాప్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు**
**-సచివాలయంలో రెండు రోజులపాటు జరగనున్న సదస్సు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌కు ప్రాధాన్యత ఇస్తూనే, ప్రజలకు సేవల విషయంలో మానవీయకోణం చూపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏఐ ఆధారిత స్మార్ట్ వ్యవస్థ ఏర్పాటుతో రియల్ టైమ్‌లో సేవలు అందించవచ్చని... ఇందుకోసం పాత విధానాల స్థానంలో నూతన సాంకేతికతను ప్రవేశ పెట్టాల్సి ఉందన్నారు. టెక్నాలజీ అనేది ప్రజల కోసం ఉపయోగపడాలని... రాష్ట్రంలో భారీ డేటా లేక్‌ను ఏర్పాటు చేయడంపై దృష్టి పెట్టామని ముఖ్యమంత్రి అన్నారు. 'ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్' అంశంపై గురువారం సచివాలయంలో ఉన్నతాధికారులతో జరిగిన వర్క్‌షాప్‌ను ప్రారంభించి, ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపైన ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేశారు.

ఇంటర్నెట్ కోసం ఎదురుచూసిన రోజులవి: 2 Mbps ఇంటర్నెట్ కోసం ఎదురుచూసిన రోజుల నుంచి డేటా ఆధారిత పాలన దిశగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దిన నేటి వరకు తన ప్రయాణాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. 30 ఏళ్లనాడు చేసిన ప్రయత్నంతో నేడు ఏపీ టెక్నాలజీలో కీలకంగా ముందుందని ప్రస్తావించారు.

మిగతా 2లో



## నాకే పేగులు మెలబెట్టినట్లుంది... ఉగ్రవాదులను ఏరేయాలి

**పహల్గామ్ ఉగ్రదాడి... మధుసూదన్ మృతదేహానికి పవన్ కళ్యాణ్ నివాళి...కుటుంబానికి అండగా ఉంటామని హామీ**

ప్రజాభూమిప్రతినిధి,కావలి:- పహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన మధుసూదన్ మృతదేహాన్ని చూసి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యుల రోదనలతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భావోద్వేగానికి లోనయ్యారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. సోమిశెట్టి మధుసూదన్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడారు. పహల్గామ్ ఉగ్రదాడిని సోమిశెట్టి మధుసూదన్ కుటుంబ సభ్యులు ఇంకా నమ్మలేకపోతున్నారని అన్నారు. పహల్గామ్‌లో ఏం జరిగింది అన్నది మధుసూదన్ భార్య పిల్లలు చెప్తుంటే తనకే పేగులు మెలబెట్టినట్టు ఉందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు.

పహల్గామ్‌లో ఉగ్రవాదులు కాల్పులను...ఉగ్రవాదులు తీరుపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ధర్మాన్ని ఆచరిస్తారని తెలుసుకుని హతమార్చారంటే ఎంతటి దారుణం అని మండిపడ్డారు. ఈ దారుణమైన ఘటనపై ప్రస్తుతం తాను మాట్లాడలేక పోతున్నానని మంగళగిరిలో ప్రెస్‌మీట్ పెట్టి అన్ని వివరిస్తానని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు.

మిగతా 2లో



## పహల్గామ్ ఉగ్రదాడి ముమ్మాటికి భద్రత లోపమే

**మోదీ, అమిత్ షా రాజీనామా చేయాలి... : వైఎస్ షర్మిల**

ప్రజాభూమిప్రతినిధి,విశాఖ:- జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి మన దేశం మీద జరిగిన దాడి అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. పహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన విశాఖ పట్నంకు చెందిన చంద్రమౌళి మృత దేహానికి వైఎస్ షర్మిల నివాళులు అర్పించారు. చంద్రమౌళి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వైఎస్ షర్మిల మాట్లాడుతూ... దేశంలో శాంతి భద్రతలు గొప్పగా ఉన్నాయని ప్రధాని మోదీ గారు ఒక క్యాంపెయిన్ నడిపారని, పెద్ద పెద్ద బోర్డులు పెట్టారని అన్నారు.

మిగతా 2లో

## ఉగ్రవాదుల ఊహకు అందని శిక్ష విధిస్తాం: ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రదాడిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారిగా స్పందించారు. ప్రతి ఉగ్రవాదిని, వారి మద్దతుదారులను గుర్తించి శిక్షిస్తామని తెలిపారు. బీహార్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ మాట్లాడుతూ... ''ఏప్రిల్ 22న (పహల్గామ్ ఉగ్రదాడిలో) మనం కోల్పోయిన కుటుంబ సభ్యులకు నివాళులర్పించేందుకు ప్రతి ఒక్కరూ రెండు నిమిషాలు మౌనం పాటించాలని నేను కోరుతు న్నాను'' అని అన్నారు. దీంతో సభకు హాజరైన వారంతా మౌనం పాటించి అంజలి ఘటించారు. ఉగ్రవాదులు, ఈ దాడికి కుట్ర పన్నిన వారికి వారు ఊహించనంత పెద్ద శిక్ష పడుతుందని తాను చాలా స్పష్టంగా చెప్పాలనుకుంటున్నానని మోదీ అన్నారు. కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామని హెచ్చరించారు.

''పహల్గామ్‌లో ఉగ్రవాదులు అమాయక పౌరులను ఎలా చంపారనే దానిపై యావత్ దేశం షాక్‌కు గురైంది. ఈ దాడిలో తమ ఆత్మీయులను కోల్పోయిన వారి వెంట దేశం మొత్తం ఉంది. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించేందుకు ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నిస్తోంది. ఇది కేవలం నిరాయుధ పర్యాటకులపై మాత్రమే కాదు... దేశం ఆత్మపై జరిగిన దాడి. ఈరోజు బీహార్ గడ్డపై నేను యావత్ ప్రపంచానికి చెబుతున్నాను. భారతదేశం ప్రతి ఉగ్రవాదిని, వారి మద్దతుదారులను గుర్తించి, శిక్షిస్తుంది. మేము వారిని భూమి చివర్ల వరకు వెంబడిస్తాము. భారతదేశ స్ఫూర్తి ఉగ్రవాదంతో ఎప్పటికీ విచ్ఛిన్నం కాదు, ఉగ్రవాదం శిక్షించబడదు. న్యాయం జరిగేలా చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేస్తారు. శిక్ష చాలా కఠినమైనది... ఈ దాడికి కారణమైన వారికి వారి ఊహకు కూడా అందని విధంగా శిక్షిస్తామని నేను స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను'' అని మోదీ అన్నారు.''మానవత్వాన్ని విశ్వసించే ప్రతిఒక్కరూ మాకు అండగా నిలిచారు. మాకు అండగా నిలిచిన వివిధ దేశాల ప్రజలకు, వారి నాయకులకు నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను'' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## పాక్ పౌరులు దేశం విడిచి వెళ్లాలి: కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ: పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి.. కేంద్రం ప్రతిదాడిని ప్రారంభించింది. భారత్‌లో ఉంటున్న పాక్ పౌరులకు తక్షణమే వీసా సేవలు నిలిపివేయాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ నెల 27 నుంచి పాక్ పౌరులకు భారత్ జారీ చేసిన వీసాలు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. పహల్‌గామ్ ఉగ్రవాద దాడి దృష్ట్యా బుధవారం జరిగిన సిసిఎస్ భేటీలో తీసుకున్న నిర్ణయం మేరకు ఈ చర్యలు చేపట్టింది. పాక్ పౌరులకు జారీ చేసిన వైద్య వీసాలు ఈ నెల 29 వరకే చెల్లుబాటు అవుతుందని వెల్లడించింది. భారత్‌లో ఉన్న పాక్ పౌరులు, వీసాల గడువు ముగిసేలోగా దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. పాక్ పర్యటనకు దూరంగా ఉండాలని భారత పౌరులకు కేంద్రం సూచించింది. పాక్‌లో ఉన్న భారత పౌరులు కూడా త్వరగా స్వదేశానికి తిరిగి రావాలని పేర్కొంది.





## హామీ ఇస్తున్నా.. అండగా ఉంటా

-రాష్ట్రంలో ప్రజలు యుద్ధవాతావరణంలో బ్రతుకుతున్నారు
-దుర్మార్గమైన, రెడ్ బుక్ పాలన సాగుతోంది
-ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం అంత సులువు కాదు
-నా అక్కచెల్లెమ్మలు, అన్నదమ్ములకు సెల్యూట్ చేస్తున్నా
-ప్రజాప్రతినిధుల సమావేశంలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి
-మన పార్టీ కచ్చితంగా అధికారంలోకి వస్తుంది
-ప్రతి కార్యకర్తకు భరోసా ఇస్తున్నాను
-జగన్ 2.0లో కార్యకర్తలకే పెద్ద పీట: వైయస్ జగన్ హామీ

2

ప్రజాభూమి

## గురుకుల పాఠశాల విద్యార్థిని ఘన సత్కారం

ప్రజాభూమి పలాస ;
ఇటీవల జరిగిన పదో తరగతి పరీక్షల ఫలితంగా పదో తరగతి ఫలితాల్లో పలాస మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల బాలికల పాఠశాల విద్యార్థిని టీ మయూరి 582 మార్కులు సాధించడంతో గురువారం ఆమెను ఉపాధ్యాయులు సత్కరించారు పాఠశాల వసతి గృహంలో చదువు తున్న 39 మంది విద్యార్థులలో 11 మంది 500 పైబడి మార్కులు సాధించారని



ప్రిన్సిపల్ కి విద్యాధర్ రావు తెలిపారు విద్యార్థుల విజయం పట్ల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు

# పాలనలో ఏఐ వినియోగించినా మానవీయకోణం ముఖ్యం

మొదటిపేజీ తరువాయి

మన ప్రభుత్వ వ్యవస్థల్లో మేథాసంపత్తి ఉన్నవారు ఉన్నప్పటికీ ఇంకా పాత విధానాలు అనుసరిస్తున్నారని... పాలనలో తీరు మారాలన్నారు.

వేగంగా భూరికార్డుల డిజిటలైజేషన్ : ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతుల్లో అధికంగా 75 శాతం భూసంబంధితమైనవే ఉన్నాయని, ఈ సమస్య పరిష్కారానికి త్వరితగతిన భూరికార్డుల డిజిటలైజేషన్ చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఒకప్పుడు ఇస్రో ఉపగ్రహ ప్రయోగాలను ఆశ్చర్యంగా చూశామని, ఇప్పుడు మన స్టార్టప్‌లు రూ.30 కోట్లతో ఉపగ్రహాలను తయారు చేస్తున్నాయని, దీంతో ప్రపంచం మనవైపు గర్వంగా చూస్తోందన్నారు. ఈ వర్క్‌షాప్ దేశానికి ఒక నమూనాగా నిలుస్తుందని, డిజిటల్, డైనమిక్, ప్రజల కోసం పని చేసే పాలనకు ఇది ఆరంభమని ముఖ్యమంత్రి అన్నారు.

రెండు రోజుల పాటు వర్క్‌షాప్ : రెండు రోజుల పాటు జరిగే వర్క్‌షాప్‌లో గుడ్ గవర్నెన్స్ కోసం ఏఐ సహా నూతన టెక్నాలజీ వినియోగం, పౌర సేవల్లో మెరుగైన ఫలితాలు సాధించడంపై ప్రధానంగా చర్చ జరుగుతుంది. ఏఐ, ఎంఎల్, డీఎల్, చాట్ జీపీటీ, జెమిని, డేటా డ్రివెన్, ఎవిడెన్స్ బేస్డ్ గవర్నెన్స్, ఏఐ ప్లేబుక్, ఏఐ బేస్డ్ పైలెట్ ఐడియాస్ వంటి అంశాలపై ప్రత్యేక సెషన్స్ జరుగుతాయి. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పౌర సేవల్లో టెక్నాలజీ వాడకం, ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలు, వచ్చే ఫలితాలపై కేస్ స్టడీస్‌ను అధికారులు పరిశీలిస్తారు. ఏయే విభాగాల్లో ఎటువంటి సాంకేతికను వినియోగించవచ్చు, ప్రస్తుతం ఉన్న సమాచారం ఆధారంగా సేవల్ని ఎలా విస్తృత పరచవచ్చు అనే దానిపై ప్రజంటేషన్ ద్వారా నిపుణులు విశ్లేషిస్తారు. వ్యవసాయం, విద్య, వైద్య, పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగాన్ని వివరిస్తారు. వర్క్‌షాప్‌లో మొదటిరోజు కార్యదర్శులు హాజరుకాగా, రెండోరోజు విభాగాధిపతులు పాల్గొంటారు. ఈ వర్క్‌షాప్‌కు సీఎస్, డీజీపీ, వివిధ శాఖల అధికారులు, కేంద్ర ఐటీ శాఖ మాజీ సెక్రటరీ చంద్రశేఖర్, వాద్వాని సెంటర్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సీఈవో ప్రకాష్ కుమార్, డబ్ల్యుజీడీటీ డీన్ కమల్ దాస్ హాజరయ్యారు.

# ఉపాధి హామీ పనులు చేసే వారిని కూలీలు అనొద్దు : పవన్ కల్యాణ్

ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరి:-



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్,మంగళగిరిలో నిర్వహించిన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా, ఉపాధి హామీ (నరేగా) పనులు చేసే వారిని "కూలీలు" అనడం సరైనది కాదని అన్నారు.ఇది మన సంస్కృతికి అనుకూలమైన పదం కాదని అన్నారు. నరేగా (ఉపాధి హామీ) శ్రామికులు, లేదా గ్రామీణ వికాస శ్రామికులు అని పిలవాలని సూచించారు. కూలీ అనేది బ్రిటిషర్స్ నుంచి వచ్చిందని గ్రామాభివృద్ధికి పాటు పడేవారు కూలీలు కాదన్నారు. మంగళగిరిలో నిర్వహించిన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న పవన్ గ్రామాల అభివృద్ధితోపాటు అవినీతిని అరికట్టడంపైనా ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. గత ప్రభుత్వ కాలంలో గ్రామాల్లో అన్యాక్రాంతమైన భూములపై సమీక్ష జరపాలని ఆదేశించారు.తనకు పల్లెలంటే ఎంతో ఇష్టం ఉన్నప్పటికీ అక్కడ ఉండే అవకాశం రాలేదని చెప్పారు. అయితే, పంచాయతీరాజ్ శాఖపై తాను ప్రత్యేకమైన ఆసక్తి చూపుతున్నానని తెలిపారు. గ్రామాలు స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలుగా ఎదగాలని ఆకాంక్షించారు. అధికారుల కృషితో గ్రామాల్లో అభివృద్ధి వేగంగా కొనసాగుతోందని, గతంలో అనేక తండాల పర్యటనల సందర్భంగా అభివృద్ధికి దారులు వేసినట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకంలో 75లక్షల మందికి పైగా శ్రామికులకు నిధులు ఇచ్చామని చెప్పారు. జాతీయ సమైక్యతను పెంపొందించేలా రాష్ట్రవ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో జాతీయ సమగ్రతా ప్రాంగణాలుండాలని అధికారులను ఆదేశించారు. 13 వేల 326 పంచాయతీల్లో జాతీయ సమగ్రతా ప్రాంగణాలు, స్థూపాలు ఏర్పాటు చేయాలన్నారు.

# నాకే పేగులు మెలబెట్టినట్లుంది...ఉగ్రవాదులను ఏరేయాలి

మొదటిపేజీ తరువాయి

ఈనెల 25న వైజాగ్ కూడా వెళుతున్నానని...చంద్రమౌళి కుటుంబ సభ్యులను ఓదార్చనున్నట్లు చెప్పుకొచ్చారు. ఉగ్రవాదులు ఎంత శాడిస్టికల్‌గా, మెతడాలికల్‌గా, కోల్డ్ బ్లెడెడ్‌గా చంపేశారంటూ మండిపడ్డారు. కాశ్మీర్ రెండేళ్లుగా ప్రశాంతంగా ఉందనే ఇంతటి దారుణానికి ఒడిగట్టారంటూ ధ్వజమెత్తారు. సమ్మర్‌లో షూటింగ్ కోసం కాశ్మీర్‌కు చాలా సార్లు వెళ్లానని.. అక్కడ పరిస్థితులు తనకు తెలుసని చెప్పుకొచ్చారు. ఉగ్రవాదులు ఎక్కడున్నా నిర్దాక్షిణ్యంగా ఏరేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో ఉమ్మడి నెల్లూరు జిల్లా కావలికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మధుసూదన్ మృతి చెందిన సంగతి తెలిసిందే. అయితే మధుసూదన్ మృతదేహాన్ని అధికారులు నెల్లూరు జిల్లాలోని కావలిలో వారి స్వగృహానికి తరలించారు. ఈ నేపథ్యంలో జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మధుసూదన్ నివాసానికి చేరుకున్నారు. మధుసూదన్ మృతికి నివాళులర్పించారు. మధుసూదన్ మృతదేహంపై పుష్పగుచ్ఛం గుచ్చి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా మృతుల కుటుంబాలను ఆదుకుంటామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్‌తోపాటు పలువురు నివాళులర్పించారు.

భావోద్వేగానికి గురైన పవన్ కల్యాణ్



పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో నెల్లూరు జిల్లా కావలికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సోమిశెట్టి మధుసూదన్ రావు మృతి చెందిన సంగతి తెలిసిందే. మధుసూదన్ రావు మృతదేహం గురువారం ఉదయం కావలి చేరుకుంది. దీంతో మధుసూదన్ మృతదేహానికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు మంత్రులు మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, సత్య కుమార్ యాదవ్‌లు నివాళులర్పించారు. ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన మధుసూదన్ భౌతిక కాయానికి కుటుంబ సభ్యుతలు కన్నీటి నివాళులర్పించారు. కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి, కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, పలువురు ప్రముఖులు, కావలి ప్రజలు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ప్రభుత్వం తరఫున కుటుంబానికి అండగా ఉంటామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు.

ముగిసిన మధుసూదన్ అంత్యక్రియలు

ఇకపోతే గురువారం మధ్యాహ్నం 3 గంటలకు వేలాదిమంది ప్రజల అశ్రునయనాల మధ్య మధుసూదన్ అంతిమయాత్ర జరిగింది. కావలిలోని మృతుని స్వగృహం నుండి బాలకృష్ణారెడ్డి నగర్ స్మశాన వాటిక వరకు అంతిమయాత్ర నిర్వహించారు. ఈ అంతిమయాత్రలో భారీగా ప్రజలు సైతం పాల్గొన్నారు. మధుసూదన్ అమర్ రహే అంటూ నినదించారు. కన్నీటి వీడ్కోలు నడుమ మధుసూదన్ అంత్యక్రియలు ముగిశాయి.

ముందస్తు ప్రణాళిక ప్రకారమే దాడి: సీఎం చంద్రబాబు

జమ్మూకాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రదాడితో దేశ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, దేశ సమగ్రత-భద్రత విషయంలో ఏకతాటిపైకి రావాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అభివృద్ధిలో దూసుకెళ్తున్న భారతదేశాన్ని చూసి ఓర్వలేక ఇలాంటి దాడులు చేస్తున్నారని అన్నారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన విశాఖ వాసి జె.ఎస్. చంద్రమౌళి భౌతికకాయాన్ని విశాఖపట్నం వెళ్లి సందర్శించిన ఏపీ సీఎం చంద్రబాబు నివాళులు అర్పించారు. చంద్రమౌళి మృతదేహంపై జాతీయ జెండా కప్పారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.'జమ్మూకాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడి ముందస్తు ప్రణాళిక ప్రకారమే జరిగింది. విహారయాత్రకు వెళ్లిన వారిపై విచక్షణారహితంగా దాడులు జరిపారు. మన రాష్ట్రానికి చెందిన రిటైర్డ్ ఎస్ బి ఐ ఉద్యోగి చంద్రమౌళి, ఐటీ ఉద్యోగి మధుసూధన్ టెర్రరిస్టుల దాడిలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. ఇద్దరు వ్యక్తులు వచ్చి ఒక్కసారిగా కాల్పులతో విరుచుకుపడ్డారని ప్రత్యక్షసాక్షి శశిధర్ చెప్పారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. మృతుల కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తాం'అని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు.'ప్రధాని మోదీ నాయకత్వంలో మన దేశం అభివృద్ధిలో దూసుకుపోతోంది. నాలుగేళ్లుగా జమ్మూకాశ్మీర్ లో కేంద్రం తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. ఉపాధి, అభివృద్ధికి నాంది పలకడంతో పాటు ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించారు. ఈ సమయంలో ఉగ్రదాడి బాధాకరం. టెర్రరిస్టులు భారత్ ను ఏం చేయలేరు. మన దేశంలో సుస్థిర ప్రభుత్వం ఉంది. సమర్థవంతమైన నాయకత్వం ఉంది. ఇలాంటి చిన్న చిన్న సంఘటనలతో ఏదో చేద్దామనుకోవడం వారి అవివేకం. అమెరికా వైస్ ప్రెసిడెంట్ మన దేశానికి రావడం, మన ప్రధాని విదేశీ పర్యటనలో ఉన్న సమయంలో దాడి వెనుక కుట్ర కోణం ఉండే ఉంటుంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితులు వచ్చినప్పుడు దేశమంతా సమైక్యంగా నిలబడాలి. ప్రధాని మోదీ నాయత్వంలో కేంద్రం చేసే ప్రతి కార్యక్రమానికి సంఘీభావం తెలపాలి'అని చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేశారు.'దేశ సమగ్రత, భద్రతను దెబ్బతీయాలని చూసే వారి ఆటలు సాగవు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి. జమ్మూ ఉగ్రదాడి నేపథ్యంలో విశాలమైన తీరప్రాంతం ఉన్న మన రాష్ట్ర భద్రత విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటాం. పోలీస్ వ్యవస్థను సమర్థవంతంగా నడిపిస్తాం. కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తాం. మేధావులు, ప్రజలు, వివిధ వర్గాలకు చెందిన ప్రతి ఒక్కరూ ఆలోచించుకోవాలి. క్లిష్ట సమయంలో కేంద్రానికి పూర్తిగా సహకరించాలి'అని ఏపీ సీఎం చంద్రబాబు కోరారు.

# పహల్గాామ్ ఉగ్రదాడి ముమ్మాటికి భద్రత లోపమే

మొదటిపేజీ తరువాయి

ఇది చూసి ఏటా 2 కోట్ల మంది కాశ్మీర్ కి వెళ్తుంటారని చెప్పారు. ఇలాంటి ప్రాంతంలో సెక్యూరిటీ లోపం ఎందుకు? తలెత్తిందని ప్రశ్నించారు. ఇది (పహల్గామ్ ఉగ్రదాడి) ముమ్మాటికి భద్రత లోపమేనని ఆరోపించారు. టూరిస్టులపై కాల్పులు జరుపుతుంటే ఆర్మీ వాళ్ళు లేనే లేరని వైఎస్ షర్మి అన్నారు.

ఒక కన్ను వేసి ఉంచే వాళ్ళు లేనే లేరని, ప్రొటెక్షన్ కోసం ఉండే సెక్యూరిటీ కూడా లేదని, ఇంతమంది చనిపోయారు అంటే ప్రభుత్వ లోపమేనని వైఎస్ షర్మిల ఆరోపించారు. ఉగ్రవాదం కంట్రోల్ చేయాల్సిన బాధ్యత కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ఉందని అన్నారు. ''మోదీ చౌకిదార్ అని చెప్పుకుంటున్నారు. ఇదేనా చౌకిదార్ తనం. ఈ ఘటనకు అమిత్ షా, మోడీ బాధ్యత వహించి రాజీనామాలు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం.

ఇది ఇంటలి జెన్స్ ఫెయిల్యూర్. దేశంలో నిఘా వ్యవస్థ దేశం కోసం పనిచేయడం లేదు. ఇండియా ఇంటలిజెన్స్ అంతా బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న వాళ్ల మీద పనిచేస్తుంది'' అని షర్మిల ఆరోపించారు.ఇంత ఘోరంగా సెక్యూరిటీ విఫలం కావడం దారుణమని... మోదీ, అమిత్ షాలకు అధికారంలో ఉండే హక్కు లేదని వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. ''వీళ్ళు దేశానికి చౌకిదార్ కాదు... బీజేపీకి చౌకిదార్లు. ఈ దేశ దర్యాప్తు వ్యవస్థ లను సొంత ప్రయోజనాలకు వాడు కుంటు న్నారు. నిఘా వ్యవస్థ బలం అంతా ప్రధాని మోదీ కోసం పని చేస్తుంది.

దేశ భద్రతను గాలికొదిలేశారు. ఇది ముమ్మాటికి కేంద్రం తప్పిద మే. ఈ ఘటనలో ఒక ముస్లిం కూడా చనిపో యారు. దేశంలో ఉన్న ముస్లింలను చెడ్డవాళ్ళు అని చూపించే ప్రయత్నం చేస్తు న్నారు. మతాల మధ్య చిచ్చు పెడుతున్నారు.

ఈ దేశంలో మతం పేరుతో యుద్ధం చేస్తున్నారు. ఈ దేశంలోనే ఇంటర్నల్‌గా భద్రత లేదు. అన్ని మతాలు సమానం అనే పరిస్థితి లేదు. ఇలాంటి పరిస్థితుల్లో తీవ్రవాదులకు అవకాశం ఇచ్చినట్లు అవుతుంది. మోదీ శ్రమ దేశ భద్రత కోసం పెట్టి ఉంటే బయట వాళ్ళు చొరబడే పరిస్థితి లేదు'' అని వైఎస్ షర్మిల అన్నారు.

# హామీ ఇస్తున్నా.. అండగా ఉంటా

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. తెగువ అంటే ఎలా ఉంటుందనేది రాష్ట్రానికి చాటి చెప్పిన నా అక్కచెల్లెమ్మలకు, నా అన్నదమ్ములకు సెల్యూట్ అంటూ ఇటీవల ఉప ఎన్నికలో ధైర్యసహసాలు చూపిన ప్రజాప్రతినిధులను వైయస్ జగన్ అభినందించారు. గురువారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైయస్ఆర్ జిల్లా ప్రొద్దుటూరు, తిరుపతి జిల్లా వెంకటగిరి మున్సిపాలిటీలు, అనంతపురం జిల్లా కంబదూరు, తిరుపతి రూరల్ స్థానిక సంస్థల్లో వైయస్ఆర్‌సీపీకి చెందిన ప్రజా ప్రతినిధులతో మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశమ య్యారు. సమావేశంలో ఆయా మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, వైస్ ఛైర్‌పర్సన్లు, కౌన్సిలర్లతో పాటు, ఎంపీపీలు, ఎంపీ టీసీలు.. ఇంకా ఆయా జిల్లాలకు చెందిన పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ముందుగా, కశ్మీర్‌లోని పహ ల్గావ్‌లో ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన వారికి వైయస్ జగన్ నివాళులర్పించారు. సంతాప సూ చకంగా రెండు నిమిషాలు మౌనం పాటించి శ్ర ద్ధాం జలి ఘటించారు. అనంతరం పార్టీ ప్రజాప్రతినిధులను ఉద్దేశించి వైయస్ జగన్ ప్రసంగించారు.ఇవాళ ఆంధ్రప్రదేశ్‌లో యుద్ధ వాతావరణంలో ప్రజలు బ్రతుకుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇలాంటి దుర్మార్గమైన, రెడ్ బుక్ పాలన ఆంధ్రరాష్ట్రంలో గతంలో ఎప్పుడూ చూసి ఉండరు. అలాంటి పరిస్థితుల మధ్య ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం అంత సులువు కాదు. ప్రజల్లో వ్యతిరేకతను గొంతు పట్టుకుని నలపడం అంత సులభం కాదు, ఇచ్చిన మాటను, మేనిఫెస్టోలో చెప్పిన మాటను నిలబెట్టుకోకపోతే నీ తోలుతీస్తాం అని చెప్పగలిగిన సత్తా వైయస్ఆర్‌సీపీకి ఉంది. ప్రతి గ్రామం నుంచి వైయస్ఆర్‌సీపీ కార్యకర్త లేచి నిలదీస్తాడని చాటి చెప్పాం. దులో భాగంగాగనే అన్యాయాలకు వ్యతిరేకంగా నిలిచిన అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కంబదూర్ నుంచి వచ్చిన ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు అలాగే వైయస్సార్ జిల్లా ప్రొద్దుటూరు మున్సిపాలిటీ నుంచి వచ్చిన ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు, అలాగే గోపవరం పంచాయితీ నుంచి వచ్చిన సర్పంచి, వార్డు మెంబర్లకు, తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం నుంచి వచ్చిన ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, అదే విధంగా తిరుపతి జిల్లా వెంకటగిరి మున్సిపాలిటీ నుంచి వచ్చిన ఛైర్‌పర్సన్లు, వైస్ ఛైర్‌పర్సన్లు, కౌన్సిలర్ల తెగువకు మరోసారి సెల్యూట్ చేస్తున్నాను. ఇంతటితో ఆగిపోదు. చాలా మంది ఇళ్లల్లో చంద్రబాబు మేనిఫెస్టో కూడా ఉంది. అప్పట్లో భారీగా ప్రకటనలు ఇచ్చారు. మేనిఫెస్టోను ప్రతి ఇంటికి ఇచ్చి.. బాండ్లు కూడా రాసిచ్చారు. వాళ్ల కార్యకర్తలతో చంద్రబాబు జగన్ ఇచ్చినవన్నీ ఇస్తాడు. అదనంగా కూడా ఇస్తాడని బాండ్లు ఇచ్చారు. ఇంకా మేనిఫెస్టోలో 143 హామీలు ఇచ్చాడు. చివరకి నా అక్కచెల్లెమ్మలు ప్రొద్దుటూరు, కడపలో ఎదురు చూస్తున్నారు. విశాఖపట్నం ఉచిత బస్సు మీద వెళ్లి రావాలని ఎదురు చూస్తున్నారు. దానికి కూడా దిక్కులేని పరిస్థితుల్లో రాష్ట్రంలో పరిపాలన సాగుతుంది. మరోవైపు వ్యవస్థలన్నీ పూర్తిగా విధ్వంసం అయ్యాయి. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో ప్రభుత్వ బడులల్లో మన పిల్లలు చదవుతున్నారని గర్వంగా చెప్పుకునే పరిస్థితి ఉండేది. అప్పట్లో ప్రభుత్వ బడుల్లో నో వేకెన్సీ బోర్డులు దగ్గరనుంచి ఇప్పుడు ప్రభుత్వ బడులకు పిల్లలను పంపించడానికి తల్లిదండ్రులు సందేహిస్తున్న పరిస్థితికి తీసుకొచ్చారు. స్కూల్లు అంతలా నాశనం అయ్యాయి. ఇంగ్లిషు మీడియం, మూడో తరగతి నుంచి సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్ తీసేశారు. మూడో తరగతి నుంచే టోఫెల్‌ని సైతం పీరియడ్‌గా పెట్టి చదివించే గొప్ప కార్యక్రమాన్ని రద్దు చేశాడు. నాడు-నేడు ఆగిపోయింది. గోరుముద్ద నాసిరకం అయిపోయింది. పిల్లలను బడికి పంపిస్తే తల్లులను ప్రోత్సహిస్తూ ఇచ్చే అమ్మ ఒడి గాలికెగిరిపోయింది. 8వ తరగతి పిల్లల చేతుల్లో ట్యాబులు కనిపించే పరిస్థితి ఉండేది. అవి కూడా ఆపేశారు. బడి పిల్లలకు బడులు పోవడం ఇవాళ నరకంగా మార్చేశారు. పెద్ద చదువులు చదువుతున్న పిల్లలకు వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో ఉచితంగా పూర్తి ఫీజులు కట్టి వారి వసతి ఖర్చుల సైతం ఇచ్చే కార్యక్రమాలు రద్దయ్యాయి. విద్యాదీవెన, వసతి దీవెన అందక ఇంజనీరింగ్ చదువుతున్న పిల్లలు చదువులు మానేస్తున్న పరిస్థితి నెలకొంది. వైద్య రంగం ఇంకా దారుణంగా తయారైంది. ఇక వ్యవసాయం గురించి చూస్తే.. ఆర్బీకేలు నిర్వీర్యం అయిపోయాయి. ఏ పంటకు గిట్టుబాటు ధర రాని పరిస్థితి. ఉచిత పంటల బీమా గాలికెగిరిపోయింది. ఇ-క్రాప్ ఎక్కడుందో తెలియని పరిస్థితి. రైతులు రోడ్డున పడి అల్లాడుతున్నారు. రూ.13,500 పెట్టుబడి సాయం కింద జగన్ ఇచ్చే పరిస్థితి పోయింది. రూ.26 వేలు చంద్రబాబు ఇస్తానన్నాడు. అది కూడా గాలికెగిరిపోయిందని ప్రతి రైతూ చంద్రబాబును తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నాడు.వ్యవస్థలు పూర్తిగా అధ్వాన్నమైన పరిస్థితుల్లో నీరుగారి పోయాయి. ఈయన ముఖ్యమంత్రి కాక మునుపు 66.60 లక్షల పెన్షన్లు ఉంటే.. 12 నెలల కాలంలో జరిగిందేమిటంటే.. 4 లక్షల పెన్షన్లు ఊడగొట్టారు. ఒక్క కొత్త పెన్షన్ ఇవ్వకుండా ఉన్న పెన్షన్లు తీసేశారు. ఇదీ చంద్రబాబు నాయుడు సాధించిన ఘనత.

అవినీతి విచ్చల విడిగా పెరిగిపోయింది. ఏ గ్రామంలో చూసినా బెల్టుషాపులు గుడి, బడి పక్కనే కనిపిస్తున్నాయి. ఏ బెల్టు షాపు చూసినా.. షాపుల్లో ధర కన్నా రూ.20 ఎక్కువే అమ్ముతున్నపరిస్థితి కళ్లముందే కనిపిస్తోంది. ఇసు క మన హయాంలో కన్నా రెండింతలు రేటుకు అమ్ముతున్నారు. మన హయాంలో ప్రభుత్వానికి ఆదాయం వచ్చేది. ఇప్పుడు ప్రభుత్వానికి ఆదాయం లేదు. మన హయాం కన్నా రెండింతలు ఎక్కువ రేటుకు అమ్ముకుంటున్నారు. మట్టి, మైనింగ్, నియోజకవర్గంలో ఏ పరిశ్రమ నడవాలన్నా ఎమ్మెల్యే దగ్గరకు వచ్చి అంతో ఇంతో ముచ్చజెప్పాలి. ఆయన ముఖ్యమంత్రికి అంతో ఇంతో ముట్టజెప్పాలి. నాకింత నీకింత అని దోచుకుని తింటున్న పరిస్థితి రాష్ట్ర మంతా కనిపిస్తుంది. దీన్నుంచి డైవర్షన్ చేయడానికి రోజుకొక డైవర్షన్ టాపిక్ ఎంచుకుంటున్నారు.

అమరావతిలో నిర్మాణాలకు 2018లో చంద్రబాబు హయాంలో పిల్చిన టెండర్ల విలువ రూ.36 వేల కోట్లు కాగా, అప్పటి కంటే ఇప్పుడు స్టీలు, సిమెంటు రేట్లు తగ్గినా, ఆ పనుల అంచనాను ఏకంగా రూ.78వేల కోట్లకు పెంచారు. టెండర్లు రింగ్ ఫార్మ్ చేసి వాళ్ల కాంట్రాక్టర్లకే ఇచ్చుకుంటున్నారు. అంతే కాకుండా గతంలో మొబలైజేషన్ అడ్వాన్సులు లేవు. పని చేస్తేనే డబ్బులు ఇచ్చే పరిస్థితి. ఈయన వచ్చిన తర్వాత మొబలైజేషన్ అడ్వాన్సులు కొత్తగా ఇవ్వడం మొదలుపెట్టాడు. అంటే 10 శాతం మొబలైజేషన్ అడ్వాన్సు ముందే ఇస్తాడు. వాళ్ల దగ్గర నుంచి 8 శాతం ఈయన తీసుకుంటాడు. అలా రాష్ట్రాన్ని దోచేస్తున్నారు. చంద్రబాబునాయుడుని నమ్మడం అంటే చంద్రముఖిని నిద్ర లేపడమే అని చెప్పాను. ఆ రోజు నేను చెప్పింది మీరు మరలా వెంటే జగన్ కరెక్టుగా చెప్పాడు మనమే మోసపోయామని మీకే అర్థం అవుతుంది. ఈరోజు ప్రతి ఇంట్లో చర్చ జరుగుతోంది. ప్రతి రోజూ డైవర్షనే. జరుగుతున్న వాటికన్నింటికీ సమాధానం చెప్పుకోలేకే ప్రతిరోజూ డైవర్షనే. ఒక రోజు లడ్డూ, మరోరోజు బోటు.. ఇంకోరోజు ఐపీఎస్ ఆధికార్ల అరెస్టులు అంటాడు. కరెంటు బిల్లులు షాక్ కొట్టేలా పెంచి దాని గురించి అడిగితే... ఆయన చేసిన లిక్కర్ స్కాంను మరలా ఇంకొకరు మీద రుద్ది అరెస్టు చేస్తాడు. ఇలా ప్రతి రోజూ ఏదో ఒక సెన్సేషన్ క్రియేట్ చేసి దాన్నుంచి టాపిక్ డైవర్షన్ చేయడం పరిపాటిగా మారింది. ఇంతకుముందు రోమన్ రాజులు మీద ప్రజల్లో వ్యతిరేకత ఎక్కువగా వస్తుందని గ్లాడియేటర్స్ అని గేమ్స్ పెట్టేవారు. మనుషులు చేతుల్లో కత్తులు పెట్టి, జంతువులను పెట్టి.. చనిపోయేవరకు యుద్ధాలు చేయించేవారు. వాటని ప్రజలు చూసేలా చేసి వారిని మభ్యపెట్టి డైవర్ట్ చేసేవారు. దీంతో రాజు ఎలా పరిపాలన చేస్తున్నారో చర్చించడం మానిప్రజలు వాటి గురించే చర్చించేవారు. మిగిలిన విషయాలు పక్కకు పోయేవి. ప్రతి రోజూ ఒక డైవర్షన్ టాపిక్, ప్రతి రోజూ ఒక డ్రామా. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో పాలన జరుగుతుంది. నేను అందరికీ ఒక్కటే చెబుతున్నా. ఇంత మంచి చేసిన మనమే ప్రతిపక్షంలో కూర్చొన్నాం. ఇక ఏ మంచీ చేయని, మోసం చేసిన చంద్రబాబునాయుడు పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పక్కరలేదు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో పరిస్థితి ఒకేలా ఉంటుంది. ఇంత మోసం చేసిన మనిషిని ప్రజలు సింగిల్ డిజిట్ రాని పరిస్థితుల్లోకి పరిమితం చేస్తారు. తప్పకుండా ఆరోజు వస్తుంది.

మరో మూడేళ్లు గడిచిన తర్వాత.. కచ్చితంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అఖండమైన మెజార్టీతో అధికారంలోకి వస్తుంది. ఈసారి వచ్చిన తర్వాత ప్రతి కార్యకర్తకు.. మన ప్రభుత్వంలో మీ జగన్ 2.0లో తోడుగా ఉంటాడు అని హామీ ఇస్తున్నాను. నేను ప్రతి కార్యకర్తకు చెబుతున్నాను. వచ్చే దఫా.. మన హయాంలో జగనన్న మీకు తోడుగా, అండగా గట్టిగా నిలబడతాడు అని మీకు హామీ ఇస్తున్నాను అని సమావేశంలో పార్టీ శ్రేణులకు వైయస్ జగన్ భరోసా ఇచ్చారు.

ప్రజాభూమి


## వైసిపి సోషల్ యాక్టివిస్ట్ అండగా 'వాసుపల్లి'

### కూటమి నేతల పై పోస్ట్ లు పెట్టారనే నెపంతో అతని పై వన్ టౌన్ లో కేసు స్టేషన్ జామీను ఇప్పించిన వాసుపల్లి

ప్రజభూమి ప్రతినిధి, విశాఖపట్నం:



వైసిపి కార్యకర్తలకు వైసిపినాయకులు వాసుపల్లి గణేష్ కుమార్ అండగా ఉంటున్నారు.ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా అది తన కష్టంలా భావించి ముందుంటున్నారు.తన పరిధి మీద వారికి సహాయం చేస్తున్నారు.అన్ని విధాలుగా వారికి అండగా నిలుస్తున్నారు.ఇటీవలగుడివాడ కి చెందిన వైసిపి సోషల్ యాక్టివిస్టనక్కెళ్ళ శ్యామ్కూటమినేతలపై తప్పుడు ప్రచారం చేశారనే అభియోగంతో అతనిపై విశాఖలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకోవడం జరిగింది.సమాచారం తెలుసుకున్న వాసుపల్లి గణేష్ కుమార్ స్థానిక నాయకులకు కార్యకర్తలకు సమాచారం చేరవేసి అప్రమత్తం చేశారు. వారిని స్టేషన్ కి పంపించారు.వాసుపల్లి చొరవతో అతనిని బయటకు తీసుకొచ్చారు.104 ఏరియాలోని తన కార్యాలయంలో కోర్టు ఖర్చుల నిమిత్తం రూ.5 వేలును నక్కెళ్ళ శ్యామ్ అందజేశారు.మంచి పాలన అందించాలని ప్రజలు కూటమి ప్రభుత్వానికి అధికారం కట్టబెడితే ఈ ప్రభుత్వం మాత్రం కక్ష సాధింపు చర్యలు టార్గెట్గా పాలన సాగిస్తుందని వాసుపల్లి గణేష్ కుమార్ ఆరోపించారు..ప్రజలు అంత గమనిస్తున్నారని పరిస్థితులు అనేవి ఒకేలా ఉండమని తప్పకుండా వచ్చే ఎన్నికల తర్వాత తమ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని తెలిపారు.పోలీసులు కూడా కూటమినేతలు చెప్పినట్లు కాకుండా ధర్మంగా వ్యవహరించాలని కోరారు.

## ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మౌన నిరసన

ప్రజాభూమి విశాఖ




జనసేన అధినేత, రాష్ట్ర ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు సంతాప దినాలులో భాగంగా విశాఖ నగర జనసేన పార్టీ అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మౌన నిరసన కార్యక్రమం ఎల్.ఐ.సి బిల్డింగ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్యేలు, వివిధ నియోజవర్గ ఇన్చార్జి లు, పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ లు, ఉత్తరాంధ్ర జిల్లాల కో ఆర్డినేటర్ లు, జిల్లా నాయకులు, గ్రేటర్ విశాఖ కార్పొరేటర్లు , మాజీ కార్పొరేటర్ లు ,వార్డ్ అధ్యక్షులు, వివిధ విభాగాల అధ్యక్షులు, వీర మహిళలకు, పార్టీ కార్యకర్తలు, జన సైనికులు, పాల్గొన్నారు

## ముస్లింలలో నా ప్రతిష్టను దెబ్బతీసే విధంగా చేస్తున్నారు సీఐ కి వినతి స్టేట్ హజ్ కమిటీ నెంబర్ మహబూబ్ బాషా

ప్రజాభూమి, పులివెందుల



ముస్లిం సోదరులలో నా ప్రతిష్టను దెబ్బతీసే విధంగా ఒక వ్యక్తి 9573521821 నెంబర్లతో నా ఇమేజ్ ను డామేజ్ చేస్తున్నారని పులివెందుల అర్బన్ సిఐ కి స్టేట్ హస్ కమిటీ నెంబర్ మహబూబ్ బాషా గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదే శం పార్టీలో చాలాకాలంగా రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతినిధిగా ఉన్నానని, కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చాక నా సేవలు గుర్తించి స్టేట్ హజ్ కమిటీ నెంబర్ గా నియమించడం జరిగిందన్నారు. పై నెంబర్ ఉన్న వాట్సప్ డీపీలో జైశ్రీరామ్ అని పెట్టి ముస్లింల సోదరులలో నా ఇమేజ్ ను డామేజ్ చేస్తున్నారన్నారు. ఈ నెంబర్ గల వ్యక్తిపై తగు చర్యలు తీసుకోవాలని సిఐ చాంద్ బాషాకు వినతిపత్రం ఇవ్వడం కూడా జరిగిందన్నారు. నా ఫోన్ నెంబర్ కు ఈ నెంబర్కు ఒక అంకె తేడా ఉంది అన్నారు. ఇది గమనించిన మైనార్టీ ఫరుక్ బాషా నాకు చరవాణిలో తెలియజేయడం జరిగిందన్నా రు. వెంటనే ఆ వ్యక్తిని పట్టుకొని చర్యలు తీసుకో వాలని సిఐ చాంద్ భాషాకు తెలియజేయడం జరిగిందన్నారు.

## నేటిలోపు ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఫీజులు చెల్లించాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఇంటర్మీడియట్ లో ఫెయిల్ అయిన విద్యార్థులు అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యేందుకు శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల లోపు ఫీజులు చెల్లించాలని శ్రీ సత్యసాయి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రఘునాథరెడ్డి తెలిపారు. పరీక్ష ఫీజు చెల్లింపుకు గడువు పొడిగించడం ఉండదని, ఫెయిల్ అయిన విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి ఆయా కళాశాలలో పరీక్ష ఫీజు చెల్లించాలని ఆయన తెలిపారు.

## రాష్ట్ర పంచాయతీ రాజ్ వేడుకల్లో సర్పంచ్, కార్యదర్శులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్ర స్థాయిలో పంచాయతీరాజ్ దినోత్సవం వేడుకలు గురువారం విజయవాడ సి కె కన్వెన్షన్ హాల్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో జరిగాయి. వేడుకలకు హాజరు కావాలని హిందూపురం రూరల్ మండలం పూలకుంట సర్పంచ్ మంజునాథ్ తో పాటు మణేసముద్రం, తూమకుంట పంచాయితీ కార్యదర్శులు గంగాధర్, కెంచరాయప్పలకు ప్రభుత్వం నుంచి ఆహ్వానాలు అందాయి. దీంతో వారు జిల్లా పంచాయితీ అధికారిణి సమతతో కలిసి గురువారం విజయవాడలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మణేసముద్రం పంచాయితీ కార్యదర్శి గంగాధర్ పన్నుల వసూళ్లలో ప్రతిభ కనబర్చినందుకు అవార్డు దక్కింది.

## శాంతియు తంగా మౌన ప్రదర్శన

ప్రజా భూమి విశాఖ



పెందుర్తి నియోజకవర్గం సుజాతనగర్ జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జమ్మూ కాశ్మీర్ పెహల్గామ్ ఉగ్రవాద దాడిలో మృతులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మూడు రోజుల సంతాపదనాల్లో భాగంగా జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు ఆదేశాల మేరకు శాంతియు తంగా మౌన ప్రదర్శన కార్యక్రమం పెందుర్తి నియోజకవర్గం సుజాతనగర్ లో నిర్వహించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా ఉదయం నుండి పెద్ద సంఖ్యలో పెందుర్తి నియోజకవర్గం ఉమ్మడి ఎన్ డి ఎ మహాకూటమి కి సంబంధించిన మండల పార్టీ అధ్యక్షులు వార్డు అధ్యక్షులు జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీ మరియు భారతీయ జనతా పార్టీల అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు నాయకులు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శాంతియుతంగా మౌనప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగినది

## వైఎస్ జగన్ ను కలిసిన తిరుపతి రూరల్ ఎంపీటీసీలు..!

-ఇటీవల జరిగిన ఎంపీపీ ఎన్నికల్లో విజయంపై అభినందనలు..

-మోహిత్ రెడ్డికి వెన్నుదన్నుగా నిలబడాలని సూచించిన జగన్..

ప్రజాభూమి,చంద్రగిరి:





వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరుపతి రూరల్ మండలంకు చెందిన ఎంపీటీసీలు, సర్పంచ్ లతో పాటు పలువురు పార్టీ ముఖ్య నాయకులు గురువారం కలిశారు. ఇటీవల జరిగిన ఎంపీపీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయానికి నిజాయతీగా నిలబడి మద్దతు తెలిపిన ప్రతి ఒక్క ఎంపీటీసీని జగన్ అభినందించారు. అంతకు ముందు ఎంపీటీసీలను స్థానిక కూటమి పార్టీల నేతలు ఎలా ప్రలోభపెట్టారు అన్న విషయాలను చెవిరెడ్డి మోహిత్ రెడ్డి జగనన్నకు వివరించారు. అనంతరం జగన్ ప్రతి ఒక్క ఎంపీటీసీ త్యాగాన్ని గుర్తు చేసుకుని అధికార పార్టీ నేతలు ఎన్నిరకాలుగా ప్రలోభాలకు గురిచేసినా పార్టీ కోసం గట్టిగా నిలబడి పార్టీ అభ్యర్థికి మద్దతు తెలపడం శుభ పరిణామన్నారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వంలో చంద్రగిరిని మళ్లీ వైఎస్ఆర్ సీపీ ఖాతాలోకి తీసుకురావాలని, అప్పటి వరకు వీరోచితంగా పోరాడాలన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అరాచకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి గ్రామ స్థాయిలో ప్రజలకు తెలియపరచాలన్నారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి యువకుడు, ఉత్సాహవంతుడుగా మీ అందరికీ సుపరిచితుడుగా కష్టపడటానికి సిద్ధంగా వున్నాడని, అతనికి అండగా నిలబడాలన్నారు. అనంతరం పలువురు ఎంపీటీసీలు జగనన్న వద్దకు వెళ్లి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తమకు అన్ని విధాలుగా అండగా నిలబడ్డాడని, ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా ఆదుకుంటారని ఆయన నాయకత్వంలో పార్టీ బలోపేతానికి పనిచేస్తామన్నారు. అనంతరం సర్పంచ్ లు, పార్టీ నేతలతో కూడా జగన్ ఆత్మీయంగా మాట్లాడుతూ చెవిరెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్న మీరంతా పోరాటయోధులన్న విషయం తమకు తెలుసునని చెబుతూ అందరినీ అభినందించారు. చివరగా తిరుపతి రూరల్ ఎంపీపీగా గెలిచిన మూలం చంద్రమోహన్ రెడ్డిని అభినందించారు.

## మండువేసవిలో మూగజీవాలకు తిండి గింజలు ఒక పాత్రలో నీటిని పోసి జీవ వైవిధ్యం కాపాడాలి...

### పిఠాపురం పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ





మూగ జీవులకు మండు వేసవి లో తిండి గింజలు ఆహారము గాను కొద్దిగా ఒక పాత్రలో నీరు పోసి జీవ వైవిధ్యం కాపాడాలని పీఠధిపతి డాక్టర్ ఉమర్ అలీషా పిలుపునిచ్చారు. గురువారం ఉదయం కాకినాడ బోట్ క్లబ్ వద్ద గల కవి శేఖర ఉమర్ అలీషా స్వామి వారి విగ్రహ ప్రాంగణంలో కాకినాడ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పక్షుల చలి వే%శీ%ద్ర%శీ%, మజ్జిగ చలి వే%శీ%ద్ర%శీ% పశువుల చలి వే%శీ%ద్ర%శీ% లను పీఠధిపతి డాక్టర్ ఉమర్ అలీషా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ లో ఉన్న శ్రీ రామకృష్ణ అద్వైత ఆశ్రమం వేదాంత ఆచార్య స్వామి కృష్ణాన%శీ%ద, భావార్లల్ జైన్ రమేష్ జైన్ అంబాలల్ జైన్ , రిటైర్డ్ ఆర్టీవో రామచంద్ర రావు,తురగా సూర్యారావు, స్టేట్ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ ఎండీ జహరుద్దీన్ జిలని ఉమర్ అలీషా పబ్లిక్ స్కూల్ కరెస్పాండంట్ హుస్సేన్ షా ముఖ్య అతిథులుగా పాల్గొని పీఠధిపతి ఉమర్ అలీషా అమృత హస్తములతో మజ్జిగ స్వీకరించారు. భావార్లల్ జైన్ విజయ్ జైన్ , ఎం ఎస్ ఎన్ చారిటీస్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ కాశిన వెంకటేశ్వరరావు గారు విశిష్ట దాతలుగా వ్యవహరించారు. పక్షుల చలి వే%శీ%ద్ర%శీ% నిర్వాహకులు పేరూరి సన్యాసిరావు అన్నపూర్ణ దంపతులు, మజ్జిగ చలి వే%శీ%ద్ర%శీ% నిర్వాహకులు కొజ్జవరపు వీరభద్రరావు అమ్మాజి దంపతులు, పశువుల చలి వే%శీ%ద్ర%శీ% నిర్వాహకులు మరిసే నాగేశ్వరరావు మరియు కాకినాడ ఆశ్రమ శాఖ కన్వీనర్ కాకినాడ లక్ష్మి పాల్గొన్నారు. యువ వాలంటీర్స్ మంద మోహన్ కృష్ణ , మండా ఉమా మాహేశ్వరి, మహేంద్ర వర్మ, భార్గవ్ , సునీత తదితరులు పాల్గొన్నారు . పీఠధిపతి డాక్టర్ ఉమర్ అలీషా స్వామి వారు మాట్లాడుతూ వేసవిలో క్రమం తప్పకుండా మజ్జిగ స్వీకరించుట ద్వారా శరీర ఉష్ణోగ్రత నియంత్రణ లో ఉండి, ఆరోగ్యం కాపాడు కొనవచ్చును అని అన్నారు. స్వామి కృష్ణాన%శీ%ద మాట్లాడుతూ డాక్టర్ ఉమర్ అలీషా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు మహోన్నత మైనది అని స్లాగీస్తూ,మానవ కల్యాణం కొరకే కాకుండా, జీవరాశి మనుగడ కోసం ప్రయత్నిస్తున్న మీ కార్యకర్తలకు కూడా భగవంతుడు ఆశీస్సులు లభిస్తాయని అన్నారు. పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో 104 ఆశ్రమ శాఖల ద్వారా 9 లక్షల మంది సభ్యులు మంచినీటి, మజ్జిగ, పక్షుల, పశువుల చలి వే%శీ%ద్రములు నిర్వహిస్తున్నామని అన్నారు.

## మే డే స్ఫూర్తితో 8 గంటల పని విధానాన్ని కాపాడుకుందాం

### లేబర్ కోడ్స్ రద్దు కై ఉద్యమిద్దాం సీఐటీయూ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




అంతర్ జాతీయ కార్మిక దినోత్సవం మే డే స్ఫూర్తితో 8 గంటల పని విధానాన్ని కాపాడుకుందాం అని, లేబర్ కోడ్స్ రద్దుకై ఉద్యమిద్దాం అని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్ పిలునిచ్చారు. స్థానిక శ్యామల సెంటర్ వద్ద సీఐటీయూ కార్యాలయంలో మే డే సందర్భంగా ప్రత్యేక కరపత్రాన్ని సీఐటీయూ జిల్లా నాయకత్వం విడుదల చేసారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్ మాట్లాడుతూ ప్రపంచ కార్మికవర్గ చరిత్రను 1886 అమెరికాలోని చికాగోలో జరిగిన కార్మిక తిరుగుబాటు మలుపు తిప్పిందిఅని, వందలాది మంది కార్మికుల ప్రాణత్యాగలతో పుట్టిన ఎర్రజండా పోరాటానికి పెట్టుబడిదరులు తల్గొగ్గి 8గంటల పని విధానాన్ని అమలులోకి వచ్చింది అని గుర్తు చేసారు. అంతకు ముందు కార్మికులతో 12 నుండి 16 గంటలు బానిసల్ల పనిచేయించేవారని మే డే పోరాటం వెట్టిచాకిరీ నుండి విముక్తి కల్పించింది అన్నారు. కానీ నేటి కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా తిరుగి కార్మికులను బానిసలుగా, పెట్టుబడిదరులకు లాభాలు పెంచేందుకు పని గంటలను 8 నుండి 12 గంటలకు పెంచాలని చూస్తుంది. కావునా నేడు కార్మిక వర్గం మే డే స్ఫూర్తితో 8 గంటల పనివిధానాన్ని కాపాడుకోవడానికి పోరాడాలని పిలునిచ్చారు. మోడీ ప్రభుత్వం ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో పెట్టుబడి దారులకు మరిన్ని లాభాలు పెంచేందుకు బ్రిటిష్ కాలం నాటినుండి కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తూ లేబర్ కోడ్స్ ను తీసుకువచ్చారని తెలిపారు. లేబర్ కోడ్స్ అమలులోకి వస్తే కార్మికులు సంఘం ఏర్పాటు చేసుకునే హక్కును కూడా కోల్పోతారని, కనీస వేతనాల చట్టం రద్దు అవుతుందని తెలిపారు. ఉద్యోగ భద్రత పర్మినెంట్ ఈ ఎస్ ఐ , పి ఎఫ్ , కార్మికుల భద్రత చివరికి సమ్మె హక్కు కూడా లేకుండా పోతుందని అన్నారు.కావున కార్మికులకు తీవ్ర స్థాయిలో నష్టం కల్గించే లేబర్ కోడ్స్ ను కరోనా విపత్కర కాలం 2020లో పార్లమెంట్ లో కనీసం చర్చించకుండా అప్రజాస్వామికంగా మోడీ ప్రభుత్వం చట్టం చేసిందన్నారు. వీటికి రాష్ట్రంలో వున్న నాటి వై.సి.పి ప్రభుత్వం, నేటి తెలుగు దేశం (కూటమి ప్రభుత్వం ) చట్టానికి మద్దతు పలికి నేడు అమలుకు సిద్ధమవుతున్నారని విమర్శించారు. కార్మిక వర్గం ఐక్యంగా లేబర్ కోడ్స్ రద్దు అయ్యే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు ఎం.సుందరబాబు, జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్, ఎస్.ఎస్.మూర్తి, జిల్లా కార్యదర్శి బి.పూర్ణిమ రాజు, నాయకులు మాచారవు, సూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

## పినపళ్ల కు రాష్ట్ర ఉత్తమ పంచాయతీ అవార్డు

### అమరావతిలో అవార్డు అందుకున్న సర్పంచ్ సుభాష్

ప్రజా భూమి ఆలమూరు




డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం పినపళ్ల గ్రామపంచాయతీకి రాష్ట్ర ఉత్తమ పంచాయతీ అవార్డు దక్కింది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కేటగిరిలకు సంబంధించి పలు పంచాయతీలకు ఈ అవార్డులను జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా అమరావతిలో గురువారం అందించారు. పేదరిక నిర్మూలన, జీవనోపాధి విభాగంలో పినపళ్లకు ఈ అవార్డు దక్కింది. పంచాయతీరాజ్ రూరల్,డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శశి భూషణ కుమార్ , పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ ల చేతుల మీదుగా సర్పంచ్ సుభాష్ తో పాటు గ్రామ కార్యదర్శి షణ్ముఖ వీర్రాజు ఈ అవార్డును అందుకున్నారు.

2021 లో ప్రతిష్టాత్మంగా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో జనసేన పార్టీ నుంచి సుభాష్ సర్పంచ్గా గెలుపొందారు. అప్పటి నుంచి పినపళ్ల గ్రామాభివృద్ధికి విశేష కృషిచేస్తూ వస్తున్నారు. ఇప్పటికే లక్షలాది రూపాయలతో గ్రామాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లారు. యువకుడైన సుభాష్ తనకున్న రాజకీయ పరిజ్ఞానంతో పాలకులు,ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ గ్రామాభివృద్ధికి తగిన నిధులు రాబట్ట గలుగుతున్నారు. గత రెండు ఏళ్లుగా ఈ గ్రామపంచాయతీ అభివృద్ధికి సంబంధించి పలు సర్వే బృందాలు ఆ గ్రామం వచ్చి పరిశీలించాయి. చివరకు అభివృద్ధితో పాటు ఆ గ్రామ పరిధిలో గల ఓఎన్జిసి, ఫ్యాక్టరీ ద్వారా జీవనోపాధి అవకాశాలు మెరుగు పడడంతో ఆ విభాగం నుంచి ఈ అవార్డు దక్కింది. ఈ అవార్డు రావడానికి సహకరించిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు, ఆలమూరు ఎంపీడీవో, ఇన్చార్జి డిఎల్పిఓ ఎ. రాజు,ఇతర అధికారులకు,ఓఎన్జిసిఫ్యాక్టరీ యాజమాన్యానికి, గ్రామస్తులకు సుభాష్ కృతజ్ఞతలు తెలిపారు.

## వేలేరుపాడు లోఎన్టీఆర్ మెగా ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన బొరగం శ్రీనివాస్

ప్రజాభూమి, వేలేరుపాడు



వేలేరుపాడు మండలంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియం నందు ఎన్టీఆర్ మెగా ఓపెన్ టోర్నమెంట్ ను తెలుగుదేశం పోలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు రాష్ట్ర ట్రాకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తాను ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రిబ్బన్ కటింగ్ చేసి క్రికెట్ ఆటను ప్రారంభించారు .బొరగం శ్రీనివాసులు బ్యాటింగ్ చేయగా స్థానిక ఎస్సై కె వి.రామారావు బౌలింగ్ తో ప్రారంభించారు. వారు ఇరువురు మాట్లాడుతూ, క్రీడలు అనేది చాలా మంచి కార్యక్రమము అని నేటి యువత ప్రతి ఒక్కరూ ఆటల్లో పాలుపంచుకోవాలని, క్రీడలు మానసిక ఉత్సాహాన్ని ఇస్తాయని యువత మద్యం, గంజాయి, బెట్టింగ్ యాప్ ల జోలికి వెళ్ళకుండా ప్రతి ఒక్కరికి క్రీడల వైపు మొగ్గు చూపాలని, ఈ క్రీడలు అనేది మంచి కార్యక్రమాన్ని ఈ యొక్క కార్యక్రమాన్ని మండలంలో ఏర్పాటు చేసినటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలుతెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి శాఖమూరి.సంజీవులు, మండల టిడిపి కార్యదర్శి కట్టం. రాంబాబు, మండల ఉపాధ్యక్షులు కురుమళ్ళ. సుధాకర్, తెలుగు యువత అధ్యక్షుడు కోటిపల్లి. ముత్యాలరావు, నాయకులు కొమ్మన. వెంకటేశ్వరరావు, కరటూరి. రాధాకృష్ణ, జాగర్లమూడి శ్రీకాంత్, చాపర్ల.శ్రీను, పసుపులేటి లక్ష్మయ్య, కొండపల్లి అచ్చిరాజు, గొంది నాగేశ్వరావు, కర్పూర గోపాలకృష్ణ, అమరవరపు వెంకన్న, పాలడుగుల సురేంద్ర, బీరం. అంజి, చిట్టిపోతుల పోసి, షేక్. సలీం, సరిహద్దు వీర్రాజు, జార్జిపుల్లారావు, కుక్కునూరు. రాంబాబు,త్రిమూర్తులు బీజేపీ పార్టీమండల అధ్యక్షులు ఓలేటి. బాలకృష్ణ, బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్య దర్శి సారె. బాబ్జి,క్రీడాకారులు క్రీడా అభిమానులు పాల్గొన్నారు.

## సంజయ్ సింగ్వి మృతికి సంతాపం

ప్రజాభూమి, వేలేరుపాడు




ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఆల్ ఇండియా కార్యదర్శి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ పొలిట్ బ్యూరో సభ్యులు, ఇంటర్నేషనల్ కోఆర్డినేషన్ ఆఫ్ రెవల్యూషనరీ పార్టీస్ అండ్ ఆర్గనైజేషన్ సభ్యులు కామ్రేడ్ సంజయ్ సింగ్వి మృతికి ఆ పార్టీ శ్రేణులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, 40 సంవత్సరాలుగా విప్లవ కమ్యూనిస్టు ఉద్యమంలో చురుకైన పాత్రను పోషించారని. వారి మరణం జాతీయ కార్మిక ఉద్యమానికి తీరని లోటన్నారు. వెలేరుపాడు మండలం మేడేపల్లి లో గురువారం జరిగిన సంతాప సభలో. నాయకులు మాట్లాడుతూ,కామ్రేడ్ సంంజయ్ సింగ్వి అమర్ హై, జోహార్ కామ్రేడ్ అని నినదించారు.వారి కుటుంబానికి ప్రఘా ఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియ చేస్తున్నాం అన్నారు.సిపిఐ యం యల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు గౌస్,పార్టీ జిల్లా నాయకులు, సిరికొండ రామారావు, వేలేరుపాడు మండల పార్టీ కార్యదర్శి కట్ట%శీ% రాంబాబు, కొర్రి కృష్ణ, కాకా బొంజయ్య, మీడియంధర్మయ్య, కొర్రి రామారావు, మడకం సుబ్బారావు, పోతయ్య, ముత్యాల రావు, పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల సీనియర్ హాస్టల్ బ్లాక్స్ నిర్మాణం కోసం స్థల పరిశీలన..

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి.



ఏలూరు మెడికల్ కళాశాలకు అవసరమైన సీనియర్ హాస్టల్ బ్లాక్స్ నిర్మాణం కోసం స్థల సేకరణకోసం బుధవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్థల పరిశీలన చేశారు. మెడికల్ కాలేజీ అధికారులకు స్థలాన్ని అప్పగించడానికి సాధ్యాసాధ్యాలను ధృవీకరించడానికి స్థానిక కలెక్టరేట్ సమీపంలోని సుమారు 1.55 సెంట్లు ఏటిగట్టు స్థలాన్ని ఆమె పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట తహశీల్దారు శేషగిరి, ఎపిఎంఎస్ఐడిసి ఈఈ రాంబాబు, తదితరులు ఉన్నారు.

## ఉగ్రవాదులు దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలి

ప్రజా భూమి, జీలుగుమిల్లి




ఉగ్రవాదులు దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలని పోలవరం ఎమ్మెల్యే బాలరాజు అన్నారు. కాశ్మీర్ – పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ, నిరసిస్తూ చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాల జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు జీలుగుమల్లి మండల కేంద్రంలో జనసేన పార్టీ ,టిడిపి పార్టీ ,బిజెపి పార్టీ ముఖ్య నాయకులతో కార్యకర్తలతో కొవ్వొత్తులు ర్యాలీ నిర్వహించిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పార్టీ కార్యదర్శి గడ్డ మనుగు రవి , మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాముతో కొవ్వొత్తుల ర్యాలీ అనంతరం చనిపోయిన కుటుంబాలకు శాంతి చేకూరాలని 2 నిమిషాలు మౌనం పాటించారు.

## అమాయక పర్యాటకులపై పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి దారుణం

ప్రజాభూమి, వి.ఆర్ పురం.

అమాయక పర్యాటకులపై పహెల్గాంలో జరిగినటువంటి ఉగ్ర దాడి దారుణమని, ఈ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం మని సిపిఎం మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ ఉద్ఘటించారు. గురువారం రేకపల్లి ప్రధాన రహదారి కూడలిలో జమ్మూ కాశ్మీర్లో జరిగినటువంటి ఉగ్ర దాడిని నిరసిస్తూ మండల సిపిఎం నాయకులు అక్కడ వీరమరణం పొందినటువంటి వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి, కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లోని పర్యాటక అందాలను ఆస్వాదించడానికి వచ్చినటువంటి అమాయక పర్యాటకులపై ముష్కరులు దాడి చేయడం పిరికిపంద చర్య అని అమాయకుల ప్రాణాలు బలి కొనడం సరైనది కాదని, ఉగ్రవాదులపై భారత ప్రభుత్వం తప్పకుండా ఉక్కు పాదం మోపుతుందని, ఆ ఉగ్రవాద కాల్పుల్లో మరణించిన కుటుంబాలకు తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని మరణించిన కుటుంబ సభ్యులు కుటుంబానికి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. మరల ఇటువంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వాలు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కారం లక్ష్మి , జిల్లా కమిటీ సభ్యులు సోయం చినబాబు. మండల కమిటీ సభ్యులు పోడియం శ్రీరామ్ మూర్తి ,పంక్కు సత్తిబాబు గుండుపూడి లక్ష్మణరావు ,కారం సుందరయ్య, చీరపు తాతబాబు, పీసాపద్యక్ష, కార్యదర్శి వెటకాని.సూరి, సారా.పాండురాజు, కమ్మెసిచ్చి సత్యనారాయణ, పంకు చందు, ఆత్మకూరి కాంతారావు, వీర్ల నాగేశ్వరరావు, నాళ్ళారపు.ప్రకాశరావు, గూటాల శివ, కుంజా కన్నయ్య, సోడే మల్లయ్య,అజరత్, రేఖపల్లి యూత్ తదితరులు పాల్గొన్నారు.




## వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండండి.

**చెరువులు, వాగులు, కాలువలు వంటి నీటివనరుల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త వహించండి.**

**తల్లిదండ్రులకు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచన.**

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు

వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లల పట్ల తమ తల్లిదండ్రులు పూర్తి అప్రమత్తతతో వ్యవహరించాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని అమ్మమ్మ, తాతయ్యల ఇళ్లకు పిల్లలను పంపించే ముందు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీ తెలిపారు. సహజంగానే పిల్లల్లో వాగులు, చెరువులు, కాలువలు వంటి నీటివనరుల్లో ఈత కొట్టాలనే కోరిక ఉంటుందని, నీటివనరులకు పిల్లలను దూరంగా ఉంచాలని, అవసరమైతే భద్రత ఏర్పాట్లు కలిగిన స్విమ్మింగ్ పూల్ కి తీసుకువెళ్లి పిల్లలు కోరిక తీర్చాలని ఎంపీ సూచించారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున సాధ్యమైనంత వరకు పగటిపూట పిల్లలను బయటకు పంపవద్దని, తప్పనిసరైతే వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీ పేర్కొన్నారు. వేసవి సెలవులు వృధా చేయకుండా సద్వినియోగం చేసుకునే దిశగా పిల్లలకు మార్గనిర్దేశం చేయాలని ఎంపీ తెలిపారు. వినోదంతో కూడిన విజ్ఞానం పెంపొందించడానికి పిల్లల అభీష్టం మేరకు



స్పోర్ట్స్ అండ్ గేమ్స్, సంప్రదాయ నృత్యాలు, చదరంగం, స్విమ్మింగ్ వంటి వాటిలో శిక్షణ ఇప్పించాలని ఎంపీ సూచించారు. పిల్లల్లో దాగివున్న వ్యక్తిగత నైపుణ్యాలను వెలికితీసేందుకు కూడా వేసవి సెలవులు దోహదం చేస్తాయని, ఆ దిశగా తల్లిదండ్రులు దృష్టి సారించాలని ఎంపీ తెలిపారు.

**భద్రత చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు ఎంపీ లేఖ:**

వేసవి సెలవుల నేపథ్యంలో చెరువులు, వాగులు, కాలువల్లో ఈత కొట్టేందుకు పిల్లలు వెళ్లే అవకాశం ఉన్నందున నీటి వనరుల వద్ద భద్రత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వెట్రిసెల్విని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. ఈ మేరకు కలెక్టర్ వెట్రిసెల్వికి ఎంపీ మహేష్ కుమార్ లేఖ రాశారు. నీటి వనరుల వద్ద సచివాలయ సిబ్బంది, గ్రామస్థాయిలో పనిచేసే ఉద్యోగులకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలని లేఖలో పేర్కొన్నారు. అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల సేవలు వినియోగించుకోవాలని ఎంపీ సూచించారు.

## అగ్ని బాధిత కుటుంబానికి నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన యుటిఎఫ్ నాయకులు.

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



ఇటీవల చొక్కానపల్లి గ్రామంలో తడం రాంబాబు అనే అతని తాటాకుఇళ్ళు విద్యుత్ షాక్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధమఇంది. దీంతో బాధిత కుటుంబ సభ్యులు సర్వం కోల్పోయి కట్టుబట్టలతో రోడ్లు పడ్డారు. ఈ ఈ విషయం తెలుసుకున్న యుటిఎఫ్ సీనియర్ నాయకులు సున్నం రాజులు యుటిఎఫ్ మండల కమిటీ సభ్యులైన కోసం రామారావు అలాగే స్థానిక సర్పంచ్ పులి సంతోష్ కుమార్ చేతులమీదుగా బాధిత కుటుంబానికి గురువారం నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. యుటిఎఫ్ ఉపాధ్యాయుల సహకారంతో బియ్యం నిత్యవసరాలు గిన్నెలు తదితర 2000 రూపాయలు విలువ చేసే వాటిని వారు వితరణగా పంపిణీ చేశారు. యుటిఎఫ్ ఉపాధ్యాయులందరికీ బాధిత తోడం రాంబాబు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి యన్ జగదీష్, కార్యదర్శులు యన్ రామకృష్ణ, యం బాబు, పూసం రామారావు, జె వెంకటరెడ్డి, గ్రామస్తులు తోడం రాజు. తదితరులు పాల్గొన్నారు.

## కాకరపల్లి కామేశ్వరరావు కి శుభాకాంక్షలు తెలియజేసిన జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్

ప్రజాభూమి జగ్గంపేట




జగ్గంపేట మండలం కాట్రావులపల్లి ఫిషర్ మాన్ సొసైటీ ఎన్నికలు బుధవారం అర్ధరాత్రి వరకు జరిగాయి. ఈ ఎన్నికల్లో చైర్మన్ గా కాకరపల్లి కామేశ్వరరావు విజయం సాధించిన అనంతరం గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. కామేశ్వరరావు అభినందించిన ఎమ్మెల్యే నెహ్రూ, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కామేశ్వరరావు ప్యానెల్ లోని 9 మంది డైరెక్టర్లు విజయం సాధించారు. వైస్ చైర్మన్ గా పల్లపాటి కామరాజు, సెక్రెటరీగా కానేటి కృష్ణ లను ఎన్నుకున్నారు. విజయం సాధించిన డైరెక్టర్ల పేర్లు కాకరపల్లి కామేశ్వరరావు, కాటే గంగారావు, కానేటి కృష్ణ, చీకట్ల వీరభద్రరావు, పల్లపాటి కామరాజు, పులప కూర చంద్రరావు, మాదబోయిన మురళీకృష్ణ, రొయ్య రాంబాబు, వల్లూరి సూరిబాబు విజయం సాధించారు. వీరందరినీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. చైర్మన్ గా విజయం సాధించిన కాకరపల్లి కామేశ్వరరావు ను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలోని నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు.

## సంక్షేమం కోరుతూ భవన కార్మికుల ఆందోళన



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం, తహసిల్దార్ కార్యాలయం : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించి, పెండింగ్ లో ఉన్న క్లైముల పరిహారాలను కార్మికులకు తక్షణం చెల్లించాలని కోరుతూ ఏపీ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంఘం సిఐటి అనుబంధం ఆధ్వర్యంలో పిఠాపురం తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వ శేషబాబ్జి, చెక్కల రాజ్ కుమార్, భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నిట్ల శ్రీను, రొంగల ఈశ్వరరావు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ బోర్డు పథకాలను అమలు చేయడానికి ఇంకెన్ని సంవత్సరాలు సమయం కావాలని ప్రశ్నించారు. ఇసుక ధర అందుబాటులోకి వచ్చిన కార్మికులకు ఉపాధి లేదని తక్షణం ఉచిత ఎల్ల నిర్మాణం కాలనీ పనులు చేపట్టి కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు భవన నిర్మాణ కార్మికుల సహనాన్ని పరీక్షించోద్దని హెచ్చరించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు ఎన్నికల ర్యాలీల సందర్భంగా రెండు కోట్ల ఆర్థిక సహకారాన్ని కార్మికులకు అందిస్తానని వాగ్దానం చేసారని గుర్తుచేశారు. మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లు తీసుకొచ్చి కార్మికుల మెడకు ఉరితాడు బిగించేందుకు సిద్ధపడుతుందని, అందుకు విరుగుడుగా మే 20వ తేదీన దేశవ్యాప్త సమ్మెలో ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ కుంచె చిన్న, దేగల సత్యన్నారాయణ, గౌరవ అధ్యక్షులు కరణం విశ్వనాథం, గడిగట్ల సత్తిబాబు, ఆకుల సత్యన్నారాయణ, సురేష్, సిహెచ్.సాంబశివ, వి.రామన్నరాజు, నుతాటి కృష్ణ, పి గోవిందాచారి. సిఐటియు నాయకులు కాళ్ల నాగేశ్వరరావు, ద్వారపురెడ్డి క్రాంతి, నక్కెళ్ళ శ్రీను, కామేశ్వరి, నందేశ్వరరావు, తాడిపర్తి రవి, జి.వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ భరత్ ను విమర్శించే స్థాయి ఎమ్మెల్యే వాసు కు లేదు

**రాజకీయాలలో వ్యక్తిగత విమర్శలు తగదు**

**టిడిపి నాయకులు యుద్ధానికి సిద్ధమైతే మేము సిద్ధమే**

**టిడిపి నాయకులకు సవాల్ విసిరిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ను విమర్శించే స్థాయి ఒకే ఒక నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కు లేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజమహేంద్రవరం సిటీ మున్సిపల్ వింగ్ అధ్యక్షులు మజ్జి అప్పారావు పేర్కొన్నారు. గురువారం రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాజమండ్రి అభివృద్ధి చెందిందంటే భరత్ చేసిన అభివృద్ధి మాత్రమేనని వివరించారు. రూ 125 కోట్లు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితో మాట్లాడి మంజూరు చేయించి దశలవారీగా అభివృద్ధి పనులు చేశారని అన్నారు.రోడ్డు డివైడర్ల మధ్యన గ్రీనరీ, క్వారీ మార్కెట్ వద్ద అంబేద్కర్ విగ్రహం, వై జంక్షన్ నుంచి లాలా చెరువు వరకు రోడ్డు సుందరీ కరణ, ఈట్ స్ట్రీట్, హ్యాపీ స్ట్రీట్, విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేందుకు పూలే, అంబేద్కర్ భవనం నిర్మాణం చేపట్టారని అన్నారు. మోరంపూడి ఫ్లైఓవర్ బ్రిడ్జి తదితర అభివృద్ధి పనులు చేశారని పేర్కొన్నారు. యాదవులకు, రజకులకు, పద్మశాలీలకు కమ్యూనిటీ భవనాలు నిర్మించారని అన్నారు. గోదావరి బండ్ అభివృద్ధికి రూ 22 కోట్లు తో ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రారంభోత్సవాలు చేస్తే టిడిపి నాయకులు అధికారంలోకి వచ్చి చెల్లికి జరగాలి మళ్ళీ మళ్ళీ పెళ్లి అన్న చందంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, ప్రారంభోత్సవాలు చేసిన పనులకు తిరిగి శంకుస్థాపనలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పార్లమెంట్లో చీఫ్ విప్‌గా పనిచేసిన వ్యక్తి మార్గాని భరత్ రామ్ ను విమర్శించే అర్హత ఎమ్మెల్యే వాసుకే లేదని, అలాంటిది ఆవారాగాళ్లయిన టిడిపి చోటామోటా నాయకులు ఎలా విమర్శిస్తారని ప్రశ్నించారు. ప్రస్తుతం టిడిపిలో ఉన్న నాయకుడు యిన్నమూరి దీపు కు రాజకీయ భిక్ష పెట్టింది భరత్ రామ్ అని అన్నారు. అతని కుటుంబ కలహాలు పరిష్కరించి, పార్టీలో ఉన్నత స్థానం కల్పిస్తే అది మరిచి విమర్శించే స్థాయికి అతను రావడం దురదృష్టకరమని అన్నారు. రాజకీయాలు శాశ్వతం కాదని ఈరోజు మీరు అధికారంలో ఉండవచ్చు, రేపు మేము అధికారం ఉండవచ్చు అయితే రాజకీయాలలో గౌరవం ఇచ్చిపుచ్చుకోవాలని హితవుపలికారు. యూత్ వింగ్ అధ్యక్షులు బిల్డర్ చిన్న మాట్లాడుతూ మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ 5 సార్లు ప్రభుత్వాసుపత్రికి సందర్శించారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు విమర్శిస్తున్నారని అయితే గతంలో 5 సంవత్సరాలు రాజమండ్రి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సతీమణి ఆదిరెడ్డి భవాని గారు ఎన్నిసార్లు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారో చెప్పాలని కోరారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చుట్టూ ఉన్న నాయకులు ఇసుక మాఫియా, మద్యం మాఫియా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే భజన పరులు అని విమర్శించారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ప్రతి పనికి ఒక రేటు తీసుకుంటారని అన్నారు. అంగన్వాడి, తదితర ఉద్యోగాలకు రూ 3 నుంచి రూ 5 లక్షలు వసూలు చేశారని తెలిపారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అబద్ధాల వాసు కాదని యాక్టింగ్ ఎమ్మెల్యే అని అన్నారు. రాజకీయాలలో వ్యక్తిగత దూషణలు తగదని అన్నారు. టిడిపి నాయకులు యుద్ధానికి సిద్ధమైతే మేము కూడా సిద్ధమేనని సవాల్ విసిరారు. యిన్నమూరి దీపు తనతో కార్పొరేటర్ గా పోటీ చేయాలని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ను కార్పొరేటర్ గా పోటీ చేయడానికి రమ్మని సవాల్ చేయడం తగదని అన్నారు. మాజీ ఎంపీ స్థాయి ఎక్కడ, యిన్నమూరి దీపుస్థాయి ఎక్కడ అని ప్రశ్నించారు. కావాలంటే బిల్డర్ చిన్న తో పోటీకి రావాలని సవాల్ విసిరారు. తాను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ను నమ్ముకోవడం వల్లే చైన్స్ స్నాచింగ్ కేసులో ఇరుక్కున్నానని అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాటం రజనీకాంత్,వివర్స్ విభాగం అధ్యక్షులు నందం స్వామి, ఎస్సీ సెల్ నాయకులు తిరగటి దుర్గ , బూత్ కమిటీ అధ్యక్షులు గణేష్, సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు రేవుల నాని, కొమ్మోజు దుర్గారావు, రోకం త్రినాథ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పలపాడు లో ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజా భూమి గండేపల్లి.




గండేపల్లి మండలం ఉప్పలపాడు లో గ్రామ సర్పంచ్ అడబాల రామాంజనేయులు ఆధ్వర్యంలో శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి కాకినాడ వారిచే గురువారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ అన్ని అవయవాలలోనూ కన్ను చాలా ముఖ్యమైనది అని అన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు దంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు తెలియజేశారు. పరిసర గ్రామాల నుంచి సుమారు 100 మంది కంటి పరీక్షలు చేయించుకున్నట్లు తెలిపారు. పరీక్షలు చేసిన అనంతరం ఆపరేషన్ చేయించుకునేవారు ఆసుపత్రికి వెళ్లాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాయుడు జ్యోతి, వార్డ్ నెంబర్ లో,శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి సిబ్బంది, పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# అన్నవరం లో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు పర్యటన

ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం



శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో వైసీపీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పర్యటించి వైసిపి కార్యకర్తలు నాయకులను మర్యాద పూర్వకంగా కలిశారు.అన్నవరం దేవస్థానంలో వ్రత పురోహితులు పెండ్యాల రాము, సుబ్రహ్మణ్యం తండ్రి సత్యనారాయణ మూర్తి ఇటీవల కాలంలో మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఏ కష్టం వచ్చినా రాము, సుబ్రహ్మణ్యం కుటుంబానికి అండగా ఉంటామని ముద్రగడ గిరిబాబు తెలిపారు.

# అఖిల్ విద్యాసంస్థల్లో ఘనంగా మూడో వార్షికోత్సవ వేడుకలు
## ఆ విద్యాసంస్థల చైర్మన్ ఇనకోటి గంగాధర్

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు




ప్రత్తిపాడు అఖిల్ విద్యాసంస్థల మూడో వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు విద్యాసంస్థల చైర్మన్ ఇనకోటి గంగాధర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రత్తిపాడు దేవర్స్ హాస్పిటల్ అధినేత డాక్టర్ విజయ,ఐలాజ్ కమిటీ సభ్యులు లాయర్ బుగత శివ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ మాట్లాడుతూ సమాజం లో పిల్లలు అన్ని రంగాల్లో రాణించటానికి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పాత్ర కీలకమైందని అన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరిస్తే సమాజం బాగుంటుందని అన్నారు. లాయర్ బుగత శివ మాట్లాడుతూ పిల్లల అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాత్ర ముఖ్యమైనది అని పేర్కొన్నారు. విద్యాసంస్థల చైర్మన్ ఇనకోటి గంగాధర్ మాట్లాడుతూ అఖిల్ విద్యాసంస్థ సమాజానికి సమర్థవంతమైన విద్యార్థులని ఉత్తమ పౌరునిగా తీర్చిదిద్దటానికి ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఇనకోటి సునీత, స్కూల్ ప్రిన్సిపాల్ గుమ్మెళ్ళ పుష్పలత,స్థానిక వ్యాపారవేత్త అనంతపల్లి శ్రీను ఉపాధ్యాయులు నాగశ్రీ, ప్రశాంతి, దివ్య పాల్గొన్నారు.

# బిజెపి మండల అధ్యక్షుడు శరకణం రాజబాబు ఆధ్వర్యంలో ఉగ్రవాద దాడి మృతులకు నివాళులు

ప్రజా భూమి కిర్లంపూడి,



జమ్మూ కాశ్మీర్ అనంత నాగ్ జిల్లా పెహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన కాల్పులలో 28 మంది పర్యాటకులు మరణించిన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఉగ్రవాద చర్యలపై నిరసన తెలియజేస్తూ,ఉగ్రవాద దాడుల్లో మరణించిన వారికి కన్నీటి నివాళులు అర్పిస్తూ, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసేలా మూడు రోజుల పాటు కార్యక్రమాలు చేపట్టింది. దానిలో భాగంగా కిర్లంపూడి మండలంలో మండల పార్టీ అధ్యక్షులు శరకణం రాజబాబు ఆధ్వర్యంలో జగపతినగరంలో కొవ్వొత్తులతో ఉగ్రవాద దాడిలో మృతులకు కన్నేటి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాటసారుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

ప్రజా భూమి గండేపల్లి



గండేపల్లి మండలం మల్లేపల్లి జాతీయ రహదారి ప్రక్కన శ్రీ దుర్గా ట్రేడర్స్ ఆఫీస్ దగ్గర రామకుర్తి బ్రహ్మాజీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ఎండలు క్రమంగా పెరగడంతో బాటసారుల దాహార్తిని తీర్చడానికి ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ వీటిని ఆదర్శంగా తీసుకుని ప్రతి గ్రామంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ఉచిత మంచినీరు అందించాలని ఆయన కోరారు.

# సి.రాయవరం లో ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం..

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్ర కొణిదెల పవన్ కళ్యాణ్ పత్తిపాడు నియోజకవర్గం శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా సూచనలు మేరకు ఏలేశ్వరం మండలం సి.రాయవరం గ్రామంలో



జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం గురువారం జరిపారు. గ్రామంలో ప్రజలకి పంచాయితీ రాజ్ శాఖ యొక్క విధివిధానాలను గూర్చి ముందుగా ప్రజలకు కూటమి నాయకులకు కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. అలాగే ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ కూటమి నాయకులు యూనిట్ ఇంచార్జ్ పలివెల శ్రీనివాస్ ఈపి రాజబాబు జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు బొట్ట సురేష్ బూత్ కన్వీనర్ దేవరాజు గ్రామపంచాయతీ సచివాలయం సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యర్రవరం- అన్నవరం 16 వ నెంబర్ జాతీయ రహదారి పక్కన పచ్చ డేరాల వెనుక ఆయిల్ మాఫియా...

## పట్టించుకోని అధికార యంత్రాంగం....

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




ఏలేశ్వరం మండలం ఎర్రవరం జాతీయ రహదారి నుంచి శంఖవరం మండలం అన్నవరం వరకు గల 16వ నెంబర్ జాతీయ రహదారికి ఇరువైపులా పచ్చ డేరాల ఏర్పాటు చేసి సుదీర్ఘ ప్రాంతాల నుండి వచ్చే లారీలకు సంబంధించిన డ్రైవర్లు ఆ పచ్చడేరా వెనకకు వెళ్లి లారీలో ఉన్న ట్యాంకర్ల నుండి డీజిల్ ని తస్కరించి ఆ డేరా ఏర్పాటు చేసిన వారికి అమ్మడం జరుగుతుంది. ఆ విధంగా లారీల నుండి తస్కరించబడిన డీజిల్ను ఏలేశ్వరం మండలం జే. అన్నవరం శంఖవరం మండలం ఎస్ పైడిపాల మొలగలపూడి తదితర ప్రాంతాలలో ఉన్న నల్ల కంకర క్వారీలకు అలాగే ఇసుక, మట్టి అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లుకు జెసిబి లకు పెట్రోల్ బంకుల కంటే తక్కువ ధర కి విక్రయిస్తున్నారు. ఈ ఆయిల్ మాఫియా ప్రతి నిత్యము జోరుగా సాగుతున్న అటు పోలీస్ వైపు నుంచి గాని ఇటు పెట్రోల్ బంకుల యజమానుల నుంచి గాని ఎటువంటి ఇబ్బందులు లేకపోవడంతో వారి వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా సాగుతుంది . ఆ విధంగా జాతీయ రహదారి పక్కన పచ్చడేరాల వెనుక అక్రమ ఆయిల్ మాఫియా పుష్కలంగా కొనసాగుతుంది. పత్తిపాడు నియోజకవర్గంలో ఎర్రవరం నుండి అన్నవరం వరకు సుమారు 18 అక్రమ ఆయిల్ మాఫియా దుకాణాలు ఉన్నాయి. మీడియా వీడియోలు తీస్తుంటే వారిపై దాడులు చేయడం గాని లేక దుర్భసలు ఆడి అవమానం చేస్తూ మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరని సవాల్ విసురుతూ మేము ఎవరెవరికి ఎంత ఇవ్వాలో అంతా ఇస్తున్నామని, రాజకీయ నాయకులు గానీ పోలీస్ గానీ లేక ఇక ఎవరైనా సరే మమ్మల్ని ఏమి చేయలేరని ఆ ఆయిల్ మాఫియా బాహాటం గానే వెల్లడిస్తున్నారు. వీరి వ్యాపారం రాత్రి పగలు అనే తేడా లేకుండా ఈ మాఫియా విచ్చలవిడిగా కొనసాగుతుంది. వీరు సంబంధిత అధికారులకు ముడుపులు అందడంతో వారి వైపు తొంగిచూసే నాధుడు కరువయ్యారు. గతంలో తూర్పుగోదావరి జిల్లా ఎస్పీగా పనిచేసిన బి.శ్రీనివాస్ వీటిపై డేగ కన్ను వేసి అక్రమ ఆయిల్ దందాను పూర్తిగా అరికట్టే కట్టారు. ఈ అక్రమ ఆయిల్ మాఫియా ఎలాంటిదంటే వారు తలుచుకుంటే జిల్లా ఎస్పీ నే కాదు జిల్లా కలెక్టర్ ని సంబంధిత అధికారులను కూడా శంకరగిరి అరణ్యాలకు బదిలీ చేసేటంతా పటిష్టమైనదిగా పేరుగాంచింది. అందుకే ఈ ఆయిల్ మాఫియా జోలికి ఏ జిల్లా ఉన్నతాధికారి గానీ సంబంధించి అధికారులు గానీ చిన్న చూపు కూడా వేయరు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం మారిన ఆ ప్రభుత్వానికి వీరు శిస్తూ చెల్లిస్తూ ఉంటారని ప్రతీతి. అంతేకాదు అధికారులలో కూడా విరంటే భయం నెలకొంది. అందుకే వీరు జోలికి ఎవరూ వెళ్లరని ఈ మాఫియా రెచ్చిపోతుంది. నిజంగా జిల్లా ఉన్నతాధికారులు మగాళ్లు అయితే ఈ మాఫియా పై ఆరా తీసి తగు చర్యలు తీసుకోవాలని పలు లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులతోపాటు అప్పో సప్పో చేసుకొని ఫైనాన్స్ మీద కొనుగోలు చేసుకొని కుటుంబాలను పోసించు కొంటున్న యజమానులు కూడా ఈ ఆయిల్ మాఫియాను అరికట్టేందుకు అధికారులు ఫిష్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమ ఆయిల్ దుకాణాలు మూసి వేయాలని పలువురు లారీ ఓనర్స్ కోరుతున్నారు.

# గ్రామాల అభివృద్ధి పట్టణాల సుందరీ కరణ తో పాటు ఆయా ప్రాంతాలలో రెండో విడత పండుగ వాతావరణం

## ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి బుజ్జి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




ఏలేశ్వరం మండలంలో గ్రామాలు పట్టణాలు అభివృద్ధే పరమావధిగా ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా పనిచేస్తున్నారు ఏలేశ్వరం ప్రజా పరిషత్ మండల అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి ( బుజ్జి ) అన్నారు. ఏలేశ్వరం మండలం బద్రవరం గ్రామపంచాయతీలో వివిధ అభివృద్ధి పథకాలకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా గొల్లపల్లి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో ఏలేశ్వరం మండలం పూర్తిగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. ఈ మండలాన్ని ఎట్టి పరిస్థితిలో అయినా అభివృద్ధి పథంలో నడిపించాలనే సదుద్దేశంతో ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా కృషి చేస్తున్నారని తెలిపారు. గడచిన ఆరు నెలల కాలంలో సుమారు ఒక కోటి 30 లక్షల 25 వేల నిధులతో ఏలేశ్వరం మండలంలోని పలు గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేసి మండలం ఉన్న 11 గ్రామపంచాయతీలలో సిసి రోడ్లు నిర్మించాలని ఉద్దేశంతో పనులు చేపట్టడం జరిగిందన్నారు. కాకినాడ జిల్లాలో ఉన్న 21 మండలాల్లోనూ ఏలేశ్వరం మండలం మొట్టమొదటి స్థానం సంపాదించిందని చెప్పుకోవడానికి గర్వంగా భావిస్తున్నానని చెప్పారు. దీనికి గల కారణం ప్రత్తిపాడు శాసనసభ్యులు వరుపుల సత్యప్రభ రాజా కృషి మాత్రమే నని గొల్లపల్లి ఆమెను కొనియాడారు. అంతేకాకుండా గ్రామానికి మరొక గ్రాంటును తీసుకువచ్చి బీటీ రోడ్లు వేసేందుకు ఆమె కృషి చేశారని అన్నారు. ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఏ స్. నుండి రెండు కోట్ల నిధులను తీసుకురావడం జరిగిందని ఇందులో భాగంగా భద్రవరం 5 లక్షల రూపాయలు, లింగంపర్తి 8 లక్షల రూపాయలతో గ్రామాలలో గురువారం ఈ రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వరుపుల తమ్మయ్య బాబు. టిడిపి మండల అధ్యక్షులు సూతి బురయ్య. ఎంపీడీఓ కే వి సూర్యనారాయణ తిరుమాలి ఎంపీటీసీ పసల సూరిబాబు. ఎంపీటీసీ కొప్పుల బాబ్జి మాజీ జెడ్పిటిసి జ్యోతుల పెద్దబాబు. బస్స ప్రసాదు. మైరాల కనకారావు. చిక్కాల లక్ష్మణరావు. పైల శ్రీధర్ నూకతాటి ఈశ్వరుడు పంచాయతీరాజ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు



# ఎర్రవరం ఏలేరు కాలువలో ఇద్దరు మృతదేహాలు లభ్యం

## మైలు స్నానానికి వెళ్లి ప్రమాదవసత్తు మనవడితోపాటు అమ్మమ్మ మృతి


ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




ఎర్రవరం లోని ఏలేరు కాలువ లో మైలు స్థానానికి వెళ్లి ప్రమాదవసత్తు బుధవారం సాయంత్రం ప్రత్తిపాడు నుండి ఎర్రవరం గ్రామానికి చేరుకొని అమ్మమ్మ మనవడు మృతి చెందిన సంఘటన జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి ఏలేశ్వరం ఎస్సై రామలింగేశ్వర తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రత్తిపాడు గ్రామానికి చెందిన
అరటకోట్ల సత్యవతి (52.) తన కొరకు తన కూతురు కొడుకు మానవడైనా అయ్యన గొర్స వీర మనోజ్ (12) ని తోడు తీసుకుని మైలు స్నానం ఆచరించేందుకు వెళ్లి సాయంత్రం సుమారు 5 గంటల సమయం ఏలేరు లో కాల్వ లో స్నానం చేస్తుండగా ప్రమాదసాత్తు కాలువ లో పడి ఊపిరి ఆడక నీరు త్రాగి ఇరువురు అక్కడికక్కడే మృతి పొందినట్లు ఏలేశ్వరం ఎస్సై ఎం. రామలింగేశ్వరరావు గురువారం తెలిపారు . మనోజ్ తల్లి ఫిర్యాదు మేరకు ఏలేశ్వరం ఎస్. ఐ రామలింగేశ్వరరావు కేసు నమోదు చేసి పోస్ట్ మార్టం నిమిత్తం గురువారం మృతదేహాలను ప్రతిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పోస్టుమార్టం అనంతరం బంధువులు కు వారి శవాలను అప్పగించారు. మనోజు ఐదవ తరగతి చదువుటున్నట్లు ఎస్సై రామలింగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించా

# పహలగామ్ లో ఉగ్రవాదుల హత్యాకాండ దుర్మార్గ చర్య..రాష్ట్రఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు

ప్రజా భూమి జగ్గంపేట



జమ్ము కాశ్మీర్లోని పహల్గామ్లో జరిగిన ఉగ్రదాడిలో అసువులు బాసిన వారికి అశ్రు నివాళులు. అర్పిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరిన రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు)జగ్గంపేట వారి కార్యాలయంలో మాట్లాడుతూ మతం పేరుతో ఉగ్రవాదులు ఈ దాడి చేయడం అమానవీయం, హేయమైన చర్య.. అని అన్నారుఈ దాడిలో జీవితాలు కోల్పోయిన వారి కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి అని అన్నారు. మతాలకు, ప్రాంతాలకు అతీతంగా దేశ ప్రజలు ఒక్కతాటిపైకి రావాలి..ఉగ్రవాదాన్ని ప్రోత్సాహించే పాకిస్థాన్ లాంటి దేశాలపై కఠినమైన ఆంక్షలు విధించాలి అని కొండబాబు కేంద్ర హోంశాఖ కోరారు.

# మన్యం వారి పాలెం వైసిపి నుండి పలువురు కార్యకర్తలు టిడిపిలో చేరిక

## టిడిపి కండువాలతో సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో జగ్గంపేట మండలం మన్యం వారి పాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోట్రు రాముడు, మాజీ సర్పంచ్ పో ట్రు కృష్ణఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చెందిన దళిత కార్యకర్తలు ఇండిగపల్లి శ్రీరాములు, ఇండిగ పల్లి రాంబాబు, తాతపూడి రాజు, కలిదిండి శరత్ కుమార్, కలిదిండి నాగేష్, మోరంపూడి అప్పలరాజు, ఆరుగోళ్ళు సంపత్ రావు, ఆరు గొళ్ళు వెంకటేష్ విలుసూరి రాజు, విలుసూరి పెద్ద అప్పారావు, విలుసూరి చిన్న అప్పారావు, విలుసూరి ప్రసాదరావు, కొల్లు లోవరాజు, వీరితోపాటు బీసీ నాయకులు బొడ్డు బైరాగి తదితర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 20 మంది కార్యకర్తలుజగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే నెహ్రూ టిడిపి కండువాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైసీపీ కార్యకర్తలు మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో నియోజకవర్గం ప్రగతి పదంలో నడిపిస్తు న్నారని వారి నాయక త్వంలో పనిచేయడానికి ఈరోజు తెలుగుదేశం పార్టీలో చేరు తున్నామని తెలియ జేశారు. ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సంక్షేమం అభివృద్ధి సమాంతరంగా ప్రజలకు అందిస్తున్న వారి నాయకత్వాన్ని బలపరుస్తూ పలువురు తెలుగుదేశం పార్టీలోకి ఆకర్షితులవడం శుభ పరిణామం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్తకొండ బాబు, ముందు ఎర్రబాబు, బొడ్డు బుజ్జి, దేవర లోవ ప్రసాద్, మొగిలి రమణ, గాది పద్దరాజు, పోట్రూ వీర్రాజు, కొండ్రపు ప్రసాద్ పాల్గొన్నారు.



## వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన చిర్ల జగ్గిరెడ్డి

ప్రజా భూమి కొత్తపేట

ఇటీవల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా వై ఎస్ ఆర్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన చిర్ల జగ్గిరెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని తాడేపల్లి లోని ఆయన స్వగృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి సత్కరించి కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ప్రతిమ అందజేసి ధన్యవాదాలు తెలిపారు.

## టెన్త్ ఫలితాల్లో ప్రతిభను చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు

ప్రజాభూమి,రామచంద్రపురం.



బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో రామచంద్రపురం శ్రీ చైళతన్య విద్యార్థులు సత్తా చాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె. రాము మాట్లాడుతూ కె. సమంత రాజారెడ్డి 590, కె .సంజు 590 ,కె.అశ్విన్ 589,కె . శ్రీ సాయి తపస్వి 589, పి . తన్మయి 588 మార్కులు సాధించి పాఠశాలలో మొదటి మూడు స్థానాల్లో నిలిచారని తెలియజేశారు ఈ సందర్భంగా ఉత్తమ మార్కులను సాధించిన విద్యార్థిని విద్యార్థులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య రీజనల్ ఇంచార్జ్ ఎం లక్ష్మీ నరేష్ మాట్లాడుతూ రామచంద్రపురం శ్రీ చైతన్య విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడమే కాకుండా నూటికి నూరు శాతం పాస్ పర్సెంట్ కూడా సాధించారని తెలియజేస్తూ ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ వారికి సహకరించిన ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## సీనియర్ విలేకరి బోయి రాంబాబుకు పరామర్శలు

ప్రజాభూమి అమలాపురం



పి గన్నవరం నియోజకవర్గం మామిడికుదురు మండలం లో మాతృ వియోగం విచారంలో ఉన్న సీనియర్ పాత్రికేయులు బోయి రాంబాబును వైసిపి నాయకులు, పాత్రికేయులు గురువారం పరామర్శించి , ప్రగాడ సానుభూతి తెలియజేసారు. గన్నవరం వైసిపి ఇన్ చార్జి గన్నవరపు శ్రీనివాసరావు సీనియర్ నాయకులు కటకంశట్టి ఆదిత్య ఎం పి టిసి సభ్యులు నల్లి దుర్గాప్రసాద్ పొలమూరిగోపాల్ మట్టపర్తి శివ కె బాలకృష్ణ సానుభూతి తెలియ జేసారు.

## విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం
### మంత్రి సుభాష్ తండ్రి సత్యం



ప్రజాభూమి,కాజులూరు.

విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అవలంభించాలని, తద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చుని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, సత్యం అన్నారు. కాజులూరు మండలం కోలంక గ్రామంలో వింగ్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో జరిగిన 8వ వార్షికోత్సవ వేడుకలల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ విద్యకు మించిన సంపద మరొకటి లేదని, ప్రణాళిక బద్ధంగా ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. నేటి ఆధునిక యుగంలో విద్యకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రామచంద్రపురం ఇంచార్జి పొలిశెట్టి చంద్రశేఖర్, హైస్కూల్ ప్రిన్సిపాల్, సిబ్బంది, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అనంతరం హైస్కూల్ ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో అధ్యాపక సిబ్బంది ఈకార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించారు.

## పహలగామ్ లో ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య
### కుడిపూడి సూర్యనారాయణరావు

ప్రజాభూమి అమలాపురం




పహలగామ్ లో ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య అని ఉగ్రవాదులు ఎక్కడ వున్నా ఏరి పారేయాలని బాదిత కుటుంబాల ను ఆదుకోవాలని ఎం ఎల్ సి కుడుపూడి సూర్యనారాయణ అన్నారు. జమ్ము కాశ్మీర్లోని పహల్గామ్లో జరిగిన ఉగ్రదాడిలోఅసువులుబాసినవారికినివాళులుఅర్పిస్తూ గురువారం రాత్రి అమలా పురం హైస్కూల్ సెంటర్ నుండి పట్నంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారుఉగ్రవాదులు దాడి అమానవీయం అని హేయమైన చర్యలు మానుకోవాలని నినాదాలు చేశారు.ఈ దాడిలో ప్రాణాలు కోల్పో యిన వారి కుటుం బాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని నినాదాలు చేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు కుడిపూడి త్రినాధ రావు. ముంగర ప్రసాద్ సాయి రాజు రవణం వేణుగోపాలరావు కట్టుజో రాము టేకి సత్య శివ చప్పిడి శోభన్ బాబు మహబూబ్ షకీలా న్యాయవాది అచ్యుత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులకు వ్యతిరేకంగా క్యాండిల్ ర్యాలీ

ప్రజాభూమి రాజమహేంద్రవరం

జమ్మూ కాశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ ధవళేశ్వరంలో బుధవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ధవలేశ్వరం సిఐ టి.గణేష్, టిడిపి కూటమి నాయకులు పాల్గొన్నారు. మృతులకు సంతాపం తెలిపారు. నిడదవోలు పట్టణంలోని గణేష్ చౌక్ నుండి గణపతి సెంటర్ వరకూ రాష్ట్ర పర్యాటక, సాంస్కతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో ఉగ్రదాడిని ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడి అమానవీయమని, ఎంత మాత్రం సహించరాదని అన్నారు. పర్యాటకులపై టెర్రరిస్టులు క్రూరమైన దాడికి పాల్పడడం కలచివేసిందన్నారు.



## నేడు గురుకుల జూనియర్ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు పరీక్ష: డి ఆర్ ఓ రాజకుమారి

ప్రజాభూమి అమలాపురం



ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు ఈనెల 25వ తేదీన ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా డిఆర్ఓ బిఎల్ఎన్ రాజకుమారి వెల్లడించారు గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయం లో డిఆర్ఓ ఛాంబర్ నందు కాకి నాడ జిల్లా తుని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ హేమలత, పరీక్షా కేంద్రాల ముఖ్య పర్య వేక్షకులు లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో ఈనెల 25 శుక్రవారం నిర్వహించనున్న ప్రవేశ పరీక్షల సన్నద్ధతపై సమీక్షించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురుకుల పాఠశాలు, ఏపీఆర్ జేసీ, ఏపీఆర్డీసీ సెట్-2025 ప్రవేశ పరీక్షలు నిర్వహణకై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అమలాపురం నందు రెండు పరీక్షా కేంద్రాలను నిర్వ హిస్తున్నట్లు తెలిపారు ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 5 నుంచి 8వ తరగతి వరకు ప్రవేశాలకు బ్యాక్ లాక్ కు సంబంధించి 40 మంది విద్యార్థులు పరీక్ష కు హాజ రుకానున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ రెసిడెన్షి యల్ డిగ్రీ కళాశాల లో ప్రవేశాల కొరకు ప్రవేశ పరీక్ష రాసేందుకు జిల్లావ్యా ప్తంగా 285 మంది హాజరు కాను న్నారని ఆమె తెలిపారు. వీరి కొరకు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠ శాల అమ లాపురం, మహాత్మా గాంధీ మున్సిపల్ హైస్కూల్ వి అగ్రహారం నందు ప్రవేశ పరీక్షలు నిర్వ హించనున్నట్లు ఆమె వెల్లడించారు గురుకు లాలలో 5,6,7,8 ప్రవేశ పరీక్ష ఈనెల 25వ తేదీ శుక్రవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహిస్తారని తెలిపారు.. అభ్యర్థులు ఒక్క నిమిషం ఆలస్యంగా హాజరైనప్పటికీ అనుమ తించాలన్నారు ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ ప్రవేశాలు, డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాల కొరకు ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహిస్తారని పేర్కొన్నారు. రెండు పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు నిరంతర విద్యుత్ సరఫరా ప్రాథ మిక చికిత్స వైద్య శిబిరం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సరఫరా వంటి కనీస వసతులను కల్పిం చడం జరుగుతుం దన్నారు ఈ కార్యక్రమం లో ప్రవేశ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ బి హను మంతరావు చీఫ్ సూపర్ ఇంటెండెంట్ లు జి నాగ సుబ్బారావు, వి విజయ కుమారి ట్రాన్స్కో ఎ ఈ ఆ నందరాజు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి,రామచంద్రపురం.





రామచంద్రపురం మండలం హసన్ గ్రామంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీ రాజ్ శాఖ వారి ఆదేశానుసారం సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ చింతపల్లి వీరభద్రరావు, హసన్ బాద చేనేత శ్రామికుల నాయకులు దొంతంశెట్టి సత్య ప్రకాష్ గాంధీ- అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.హసన్ బాద గ్రామ పంచాయతీ కార్యదర్శి కాశి రాకేష్ కుమార్ సభ నిర్వహిస్తూ పంచాయతీ రాజ్ దినోత్సవం గురించి గ్రామస్థులకు వివరించారు.ఇటీవల శ్రీనగర్ లో ఉగ్రవాదుల చేతిలో దుర్మరణం పొందిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఒక్క నిమిషం మౌనం పాటించారు.హసన్ బాద గ్రామానికి సర్పంచ్ గా ఎన్నికై గ్రామానికి విశిష్ట సేవలందించిన గ్రామ మాజీ సర్పంచ్ లు అల్లక సుందర రావు, కొండా అమ్మాజీ, గొల్లపల్లి పార్వతి తదితరులను ప్రస్తుత సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, గ్రామ పెద్దలు చింతపల్లి వీరభద్రరావు వారిని ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లా డుతూ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ సర్పంచ్లను సత్కరించడం అభినందనీయమని,ప్రతీ గ్రామ పౌరుడు కూడా పారిశుద్ధ్యం పట్ల బాధ్యతగా ఉండి మన ఇంటినీ మన ఇంటి పరిసర ప్రాంతాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని గ్రామస్థులకు తెలియజేసారు .సర్పంచ్ మాట్లాడుతూ మన గ్రామానికి విశిష్ట సేవలందించిన మాజీ సర్పంచ్ల సేవలను కొనియాడుతూ వారిని సత్కరించుకోవడం సమంజసనీయమనీ బావించి వారిని గౌరవించడం జరిగిందని తెలిపారు. దొంతంశెట్టి సత్య ప్రకాష్ మాట్లాడుతూ మన గ్రామ సర్పంచ్ ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడంలో ముందుంటారని వారిని కొనియాడారు.గ్రామ సభలో గ్రామ సమస్యలపై చర్చించారు.అనంతరం హసన్ బాద జెడ్ పి పి ఎచ్ స్కూల్ టెన్త్ క్లాస్ లో 574 మార్కులతో స్కూల్ ఫస్ట్ వచ్చిన చోడిశెట్టి నాగ విజయ మహేశ్వరి, 571మార్కుల తో స్కూల్ సెకండ్ వచ్చిన దాకే ఆకాంక్ష 565 మార్కులతో స్కూల్ థర్డ్ వచ్చిన సూరంపూడి దిలీప్ తదితర విద్యార్థులను అభినందిస్తూ సర్పంచ్ వారిని సత్కరించారు.గ్రామానికి 12 సంవత్సరములుగా పారిశు ధ్య సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికులు రెడ్డిను సర్పంచ్ సత్కరించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు,గ్రామ పెద్దలు చోడిశెట్టి భద్రరావు,బొల్లం సత్తిరాజు, వి ఆర్ ఓ నరహరశెట్టి సత్తిబాబు, సచివాలయం ఇతర శాఖల సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజమార్గం: సెషన్స్ కోర్టు జడ్జి హరి నారాయణ
### మే 10 వ తేదీన నేషనల్ మెగా లోక్ అదాలత్ విజయవంతం చేయండి.

ప్రజాభూమి,రామచంద్రాపురం.



ఒక వివాదం కానీ, సమస్య కానీ పరిష్కారం కావాలంటే ప్రధానంగా రాజీ మాత్రమే రాజమార్గమని దీనికి మించిన ఉత్తమమైన మార్గం లేదని సెషన్స్ కోర్టు జడ్జి ఎం .హరి నారాయణ అన్నారు. ఈ మేరకు గురువారం సాయంత్రం మండల న్యాయ సేవా అధికార సంస్థ (ఎం ఎల్ సి )సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూమే 10వ తేదీన జరిగే నేషనల్ మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు రామచంద్రపురం 13వ అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు జడ్జి ఎం. హరినారాయణ కోరారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాంపత్య వివాదాలు పెరిగిపోయాయని, రాజీ చేయదగ్గ కేసుల్లో రాజీపడడం వల్ల సమయం, ఆదాయం కూడా ఆదా వుతుందని రాజీమార్గమే రాజమార్గమని ఆయన అన్నారు .ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి కే .వెంకటేశ్వరరావు, ఆర్డిఓడి. అఖిల, డిఎస్పి బి.రఘువీం "ఎం ఎమ్.ఎల్ ఎస్ సి సభ్యులు బొడ్డపాటి సురేష్ కుమార్, పి. వి. ఎస్. జానకి తదితరులు పాల్గొన్నారు

## అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రీ సర్వే ప్రక్రియ జాయింట్ కలెక్టర్ టి నిశాంతి

ప్రజాభూమి అమలాపురం



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీసర్వే ప్రక్రియ చట్టపరమైన సూత్రాలు, సహజ న్యాయానికి కట్టుబడి అధునాతన సాంకేతికతతో అత్యంత పారదర్శ కంగా భవిష్యత్తులో ఎటువంటి వివాదాలకు ఆస్కారం లేని రీతిలో నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషా%శీ%తి రెవెన్యూ సర్వే సిబ్బందిని ఆదేశించారు.గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నందు రెవెన్యూ సర్వే సిబ్బందితో సమావేశం నిర్వహించి రెండో దశ రీ సర్వే ప్రక్రియ నిర్వహణపై సమీక్షించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా రీసర్వే కార్యకలాపాలు సజావుగా నిర్వహించాలన్నారు రెవెన్యూ రికార్డులలోని లోపాలను సరిదిద్ది భవిష్యత్ తరాలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. సర్వే చేసిన డేటాను ఉపయోగించి భూ రికార్డులను తయారు చేసి వాటిని డిజిటలైజ్ చేయాలన్నారు ఈ రెండవ దశలో ప్రతి ప్రక్రియకు గడువులు విధించారని ఆమె తెలిపారు జూన్ 21 నాటికి రెండోలే సర్వే పూర్తి చేయాలని ఆమె సూచించారు. 13 నోటిఫికేషన్ జారీలో ఇబ్బందులు ఎదురైనట్లయితే జస్టిఫికేషన్ నివేదికను సమర్పించాలన్నారు. గ్రామ సర్వేయర్లు వీఆర్వోల సామర్థ్యాలను అంచనా వేసేందుకు మండలాల వారీగా సామర్థ్యపరీక్షలు నిర్వహించాలని సూచించారు ప్రశ్నావళిని ముద్రించేటప్పుడు ఎటువంటి లీకేజీకి ఆస్కారం లేకుండా తాసిల్దారులు జాగ్రత్తలు పాటించాలన్నారు గ్రామ మండల, సర్వేయర్లు రీ సర్వే డీటీలు, తాసిల్దార్లు తమ తమ లాగిన్లు కు వచ్చిన డేటాను కచ్చితం గా అధికారులకు తమ లాగిన్ ల ద్వారా సమర్పించాలన్నారు రీ సర్వే మొబైల్ యాప్ లో సిబ్బంది హాజరు నోటీసులు జారీ రైతులకు సమాచారం తనిఖీ నివేదికలు వంటి పలు అంశాలు పొందుపరుస్తూ పారదర్శకంగా సర్వే నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాజకుమారి ఆర్డీవోలు పి శ్రీకర్ డి అఖిల కే మాధవి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కే ప్రభాకర్ తాసిల్దారులు ఆర్ ఎస్ డి టి లు, గ్రామ మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

## కోలంక శిబిరంలో ఎంపికైన వారికి కంటి ఆపరేషన్లు

ప్రజాభూమి, కాజులూరు.

కాజులూరు మండలం కోలంక గ్రామంలో ఈ నెల 10న నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో ఎంపికైన వారికి కాకినాడ కిరణ్ కంటి హాస్పటల్ నందు ఆపరేషన్లు చేశారు.ఈమేరకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి మహోత్సవం సందర్భంగా కోలంకలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న వారిలో కొంతమందికి గురువారం కాకినాడ కిరణ్ కంటి హాస్పిటల్ లో ఉచితంగా ఆపరేషన్లు చేయించారు.కాగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గుంటూరి మాణిక్యం , మోడరన్ డిగ్రీ కళాశాల అధినేత లయన్ జి వి రావు ఈకార్యక్రమ నిర్వహించారు.



## టెన్త్ ఫలితాల్లో సత్తా చాటిన సెయింట్ ఎన్ గ్లోరియా విద్యార్థులు
### నూరు శాతం పలితాలు సాదించిన హైస్కూల్

ప్రజాభూమి,రామచంద్రపురం.







రామచంద్రపురం పట్టణంలో గుర్తింపుకు మారుపేరైన ఏకైక సంస్థ సెయింట్ ఏన్ గ్లోరియా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు బుధవారం ప్రకటించిన పది ఫలితాల్లో తమ సత్తా చాటి హౌరా అనిపించారు. దీంతో ఆ హైస్కూల్ పేరు మరోసారి పట్టణంలో మంచి గుర్తింపు తెచ్చుకుంది. కాగా డి.చరణ్ 600 మార్కులు గాను 587 మార్కులు సాధించి ప్రథమ స్థానం, సిహెచ్.చంద్రవథన్ 583 మార్కులు సాధించి ద్వితీయ స్థానం, సూరంపూడి రమ్య 580 మార్కులు తెచ్చుకుని హైస్కూల్లో తృతీయ స్థానంలో నిలిచారు. మొత్తం ఈహైస్కూలు నుండి 77మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా నూరు శాతం ఉత్తీర్ణుల విజయం వీరిలో 40 మంది విద్యార్థులు 500 మార్కులు పైబడే సంపాదించుకున్నారని హై స్కూల్ కరస్పాం డెంట్ తాతపూడి శ్రీకాంత్ ఆంధ్రప్రభ కు తెలియజేశారు . దీంతో పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరచిన విద్యార్థులను ప్రదానో పాధ్యాయులు టి. శ్రీకాంత్ ఉప ప్రదానో పాధ్యాయులు టి.చంద్రకాంత్ , విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు,అభినందనలు తెలియ జేస్తారు. అలాగే తమ పిల్లలు అత్యంత ఫలితాలు సాధించిన సందర్భంగా పాఠశాల యాజమాన్యానికి విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు ఈసంధర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉగ్రమూకల ఉన్మాదం దుర్మార్గం మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

అమాయకులైన పర్యాటకులపై విరుచుకుపడి పొట్టన పెట్టుకున్న ఉగ్రమూకల ఉన్మాద చర్యలు దుర్మార్గపూరితమనిమాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోరుమామిళ్ల లో అయన మాట్లాడుతూ ప్రశాంతమైన భారతదేశంలో ఉగ్రవాదులు చేస్తున్న ఇలాంటి దుశ్చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.మనుషుల ప్రాణం విలువ తెలియని ఇలాంటి కిరాతకులను వెతికి వెతికి ఏరిపారేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఉగ్ర మూకల తుపాకీ తూటాలకు బలి అయిన వారికి ప్రగాఢ సంతాపాన్ని,వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు.మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుని, క్షత్రగాత్రులకి ఉన్నత స్థాయి వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.వీలైనంత త్వరగా క్షతగాత్రులందరూ కోలుకోవాలని ఆకాంక్షించారు.

## పదవ తరగతి పరీక్షలలో పాఠశాల స్థాయిలో రికార్డు నెలకొల్పిన లాస్య..

ప్రజాభూమి, పులివెందుల(సింహాద్రిపురం)



పదవతరగతి పరీక్ష ఫలితాలలో సింహాద్రిపురం మండలం కోవరంగుట్ట పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పి. లాస్య 583 మార్కులు సాధించించింది.కోవరంగుట్టపల్లి గ్రామంలో ఒక సాధారణ కుటుంబంలో నాగ సుధాకర, రమాదేవి దంపతుల కుమార్తె అయిన లాస్య చిన్ననాటినుంచే ప్రాథమిక పాఠశాల విద్యలో అందరికంటే ముందుండి చురుకుగా ఉంటూ అంచెలంచలుగా తన ప్రతిభా పాటవాలను మెరుగుపరుచుకుంటూ 2024-25 విద్యా సంవత్సరం లో ఎస్ ఎస్ సి ఫలితాలలో రికార్డు స్థాయిలో కోవరంగుట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని గత ఫలితా లను అధిగమించి పాఠశాల 583 మార్కులను సాధించిన లాస్యకు సింహాద్రిపురం మండల విద్యా శాఖధికారులు ఓబులేసు,ప్రభుదాసు , ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రామసుబ్బారెడ్డి, అంగడి నాగేంద్ర,, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణమ్మ ఉపాధ్యాయులు సతీష్, సుధాకర్, ఇతర ఉపాధ్యాయులు లాస్య ను అభినందించారు.

## తాలూకా స్థాయి హాస్టల్ విద్యార్థుల్లో టాప్ స్థానంలో నిలచిన బిందులత

ప్రజాభూమి, పులివెందుల



బుధవారం విడుదలైన పది తరగతి పరీక్షల ఫలితాల్లో స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని ఏ.బిందులత మండల ద్వితీయ స్థానం లో నిలిచింది. 579 మార్కులతో తన ప్రతిభను చూపించింది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా మార్కులు సాధించడం పట్ల ప్రజలు, ఎస్సీ బాలికల వసతి గృహ వార్డెన్ నాగేశ్వరమ్మ, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వార్డెన్ నాగేశ్వరమ్మ మాట్లాడుతూ ఏ.బిందులత ఎస్సీ బాలికల వసతి గృహంలో ఉంటూ చదువుపై శ్రద్ధ కనబరచి ఈసారి పదోతరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిందని, తాలుకా స్థాయి హాస్టల్ విద్యార్థుల్లో టాప్ స్థానంలో నిలిచిందని ఆమె అన్నారు. హాస్టల్లో చదువుకుంటూ5 79 మార్కులు సాధించడం చాలా గొప్ప విషయం అన్నారు. అంతకుముందుగా వార్డెన్ నాగేశ్వరమ్మ బిందులతకు స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉగ్రవాదుల కాల్పుల వెనుక పాకిస్తాన్ కుట్ర

### పిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి




ప్రజాభూమి, పులివెందుల

భారత పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పు లు జరిగిన ఘటన వెనుక పాకిస్తాన్ హస్తము ఉందని పిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. పులివెందుల పట్టణంలోని వారి కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లా డుతూ కాశ్మీర్ లో జరిగినటువంటి టెర్రరిస్ట్ దాడిలో దాదాపు 30 మంది యాత్రికులు మరణించడం చాలా బాధాకరం అని అన్నారు. గత 5రోజుల క్రితమే పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ మునీర్ పాకిస్తాన్ ఓవర్సీస్ సమ్మెట్ స్టేట్ మెంట్ చూస్తే భారతదేశాన్ని ఏ విదంగా అస్థిరపర్చాలని కుట్ర కనబడుతుంద న్నారు. హిందువులు, ముస్లింలు కలిసి ఉండలేరు అని పాకిస్తాన్ లో అన్న మాటలను ఈరోజు కాశ్మీర్ లో టెర్రరిస్ట్ దాడుల ద్వారా రుజువుచేయాలని చూస్తున్నారన్నారు. కాబట్టి భారతదేశ ప్రజలందరు ఖండించాల్సిన అవసరం వచ్చిందన్నారు. బటేంగే తో కటేంగే అనేది ఇవాలా నిజం అని యాత్రికులను ఏ మతం అని అడిగి మరి చంపడం ద్వారా హిందూ ముస్లింల మధ్య ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని కుట్ర కనబడుతుందన్నారు. మృతుల కుటుంబాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాల అండగా నిలబడాలని ఉగ్రవాదం పోరుపై యావత్ భారతదేశం కలిసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటన జరగకుండా, అమాయక ప్రజల ప్రాణాలు కోల్పోకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.

## వరుణ్ హై స్కూల్ లో టాపర్ గా నిలిచిన యల్ వెంకట చరణ్య

### కరస్పాండెంట్ ఏలిచర్ల వెంకట రమణ రెడ్డి






ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం

బ్రహ్మంగారి మఠం మండల కేంద్రం లో గల వరుణ్ హై స్కూల్ లో ఈ సంవత్సరం టెన్త్ క్లాస్ మర్క్స్ వరుణ్ స్కూల్ నుండి యల్. వెంకట చరణ్య కు 582 మర్క్స్ తో టాపర్ గా వచ్చింది అని వరుసగా ఏ. భరత్ 566,యు. సింధూజ 565,పి. నోహిత 536,చైతన్య 531,పి.సంధ్య 511,మరియు ఎస్ ప్రత్యూష 502 మర్క్స్ వచ్చాయని వరుణ్ స్కూల్ క్యారస్పాండెంట్ ఏలిచర్ల రమణ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా రమణ రెడ్డి మాట్లాడుతు ఈ ఏడాది పదవతరగతి పరీక్షలు మన మండలం లో ఎంత పగడ్బందిగా జరిగాయో మనందరికీ తెలిసిన విషయమే, అలా జరిగితేనే ఎవరి ప్రతిభ ఎంతో తెలుస్తుంది. అలా ఈ సంవత్సరం జరిగిన పరీక్షల్లో మండల టాపర్ గా మా వరుణ్ హైస్కూల్ విద్యార్థిని యల్. వెంకట చరణ్య రావటం మా అధ్యాపక బృందానికి, మా పాఠశాల కు ఎంతో గర్వకారణం అని తెలియచేస్తూ, ఇంతటి గొప్ప విజయాన్ని అందించిన మా విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన మా హెడ్ మాస్టర్ మరియు అధ్యాపక బృందానికి ప్రత్యేక అభినందలు తెలిపిన కారాస్పాడెంట్ ఎలిచర్ల వెంకట రమణారెడ్డి.

## టిటిడి కళ్యాణ మండపాన్ని తెరిపించండి

### - టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డికి వినతిపత్రం

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) కళ్యాణ మండపాన్ని తెరిపించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ కోరారు. గురువారం ఏపి మార్క్ ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డితో కలిసి టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. పేద ప్రజల వివాహ శుభ కార్యాల కోసం 1998 ఏడాదిలో నిర్మితమైన టిటిడి కళ్యాణ మండపాన్ని విలైనంత త్వరగా వినియోగంలోకి తెచ్చేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. గత వైకాపా ప్రభుత్వంలో పునర్నిర్మాణం పేరుతో పనులు ప్రారంభించారని, అయితే ఇంతవరకు 90 శాతం వరకు మాత్రమే పనులు పూర్తి చేశారన్నారు. మిగిలిన ఉన్న పనులకు నిధులు కేటాయించాలని, మండపాన్ని ప్రారంభించాలని గాలిహరిప్రసాద్ కోరారు. అలాగే పవిత్ర పుణ్యక్షేత్రం గండి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానానికి సంబంధించి టిటిడి ఆధినంలో ఉన్న బంగారు, వెండి ని గండి క్షేత్రానికి ఇప్పించాల్సిందిగా విన్నవించారు. దీంతో పాటు స్వామి వారి ప్రసాదం తయారు చేసేందుకు లడ్డూ పోటుకు అవసరమైన నిధులను మంజూరు చేయించాల్సిందిగా కోరారు. పాలక మండలి సమావేశంలో వీటిని చర్చించి చర్యలు తీసుకుంటామని టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దశరధ, రవి తదితర నాయకులు పాల్గొన్నారు.

## రంగనాథ స్వామి ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన కోనేరు ను ప్రారంభించిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

**పూర్ణకుంభంతో ఎంపీని ఘన స్వాగతం పలికిన వేదపండితులు**

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని రింగ్ రోడ్డు సమీపంలో ఉన్న రంగనాథ స్వామి దేవస్థానంలో నూతనంగా 65 లక్షల వ్యయంతో నిర్మించిన కోనేరును ఎంపీ అవినాష్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఈవో రమణ వేద పండితులతో ఘన స్వాగతం పలికారు. ముందుగా శ్రీ రంగనాథ స్వామిని దర్శిం చుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం వేద పండితులు రాజేష్ స్వామి కోనేరు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి కోనేరును ఎంపీ చేతుల మీదుగా ప్రారంభ జయించారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో పురాతనమైన దేవాలయంలో కోనేటి కొరత ఉందని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి 65 లక్షల రూపాయలు పైన శాంక్షన్ చేయించి కోనేరు కు నిధులు విడుదల చేయించారన్నారు. ఈ కోనేరు ఉండడంవల్ల భక్తులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. స్వామివారికి తల నీలాలు సమర్పించుకున్న తర్వాత ఈ కోనేటిలో స్నానాలు చేసి స్వామివారిని దర్శించుకుంటే ఎంతో పుణ్యం వస్తుందని భక్తుల నమ్మకం అన్నారు.అందులో భాగంగానే ఈ కోనేరు ను నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల కన్వీనర్ అంబకపల్లె బాబు రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మాజీ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, జే సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్,అంకాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ ప్రసాద్, కౌన్సిలర్లు కోడి రమణ, బ్రాహ్మణపల్లి మహేశ్వర్ రెడ్డి, లక్ష్మీ భార్గవి, కోళ్ల భాస్కర్, మాధవాచారి, చంద్రమౌళి, పద్మనాభ రెడ్డి, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నార

## ఘనంగా ప్రారంభమైన అంకాలమ్మ తల్లి తిరుణాల వేడుకలు

**బండలాగుడు పోటీలను ప్రారంభించిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బీటెక్ రవి)**

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండ లం అంకాలమ్మ గూడూరు గ్రామంలో అంకాలమ్మ తల్లి తిరుణాల వేడుకలను ఘనంగా అంకాలమ్మ తల్లి దేవస్థానం కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు గురువారంనిర్వహించారు.ఈ వేడుకల్లో పులివెం దుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ అంకాల మ్మ తల్లి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందుకున్నారు. అంతకుముందుగా బీటెక్ రవి ని ఆలయ కమిటీ చైర్మన్ సోమ కొండారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు గ్రామ టీడీపీ నాయకులు మేళా తాళాలతో ఘన స్వాగతం పలికారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బండలాగుడు పోటీలను బీటెక్ రవి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సంస్కృతి,సాంప్రదాయాలు ప్రతిభింబించేలా బండలాగుడు పోటీలు నిర్వహిస్తుండడం అభినం దనీయమన్నారు.రైతులందరు రాజీకియాలతో సంబంధం లేకుండా ఈ పోటీలను బ.్ కి_(శ్ ద్దలతో నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. అంకాల మ్మ తల్లి తిరుణాల ఎన్నో ఏళ్ల నుంచి ఆనవాయి తీగా జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేతలు వెంపల్లె మండల పరిశీల కుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి ,తొండూరు మండల పరిశీలకుడు మారెడ్డి జయ భరత్ రెడ్డి ,పులివెందుల మాజీ టీడీపీ పట్టణ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి , వేముల మండల టీడీపీ నాయకుడు అంకిరెడ్డి , అంకాలమ్మ గూడురు టీడీపీ నాయకులు, అమర్నాథ్ రెడ్డి, అంకి రెడ్డి, బాబు రెడ్డి, సాంబశివరెడ్డి, శివ మోహన్ రెడ్డి, ఆనంద్ రెడ్డి ,సదాశివ రెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## గ్రామాల సంక్షేమం కోసమే పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రారంభమైనది

**సెక్రటరీ చంద్ర, నర్వకాటి పల్లి సర్పంచ్ లక్ష్మీ నరసమ్మ, తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు షేక్ గఫూర్ రెహమాన్,**

ప్రజాభూమి ఒంటిమిట్ట:



గ్రామ పంచాయతీ రాజ్ దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 24న జరుపుకుంటారు. ఇది భారతదేశంలో పంచాయతీ రాజ్ వ్యవస్థ ప్రారంభమైన రోజును గుర్తుగా నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా ఒంటిమిట్ట మండలం నర్వ కాటిపల్లి గ్రామం పంచాయతీలో గురువారం నాడు పంచాయతీరాజ్ దినోత్సవ గ్రామసభ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా టిడిపి నాయకులు గఫూర్ రెహమాన్ మాట్లాడుతూ గ్రామాల సంక్షేమం కోసమే పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రారంభమైనది1993లో ఈ తేదీన 73వ రాజ్యాంగ సవరణ చట్టం అమలులోకి వచ్చింది.ఈ సవరణ చట్టం ద్వారా గ్రామ పంచాయతీలు, మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులకు రాజ్యాంగ హెూదా లభించింది. అని అన్నారుఈ వ్యవస్థ ద్వారా ప్రజలు స్థానిక పరిపాలనలో ప్రత్యక్షంగా పాల్గొనగలిగే అవకాశం పొందగలిగామనిప్రధాన లక్ష్యాలు:గ్రామీణ అభివృద్ధికి పునాది వేసే దిశగా చర్యలు తీసుకోవడం.గ్రామస్తుల సంక్షేమం కోసం పంచాయతీల సామర్థ్యాన్ని పెంపొందించడం.ప్రజాపాలనలో పారదర్శకత, బాధ్యత కల్పించడం జరిగిందని.ఇటీవల దినోత్సవ (2025) విశేషాలు:ప్రధాని మోదీ బీహార్ రాష్ట్రం నుండి జాతీయ స్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించారు.గ్రామ పంచాయతీ పురస్కారాలు పంపిణీ చేశారు.13,500 కోట్ల విలువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడం జరిగింది అని.ఇది గ్రామ స్థాయిలో ప్రజల పాలనకు ఉన్న ప్రాధాన్యతను గుర్తు చేసే రోజు. గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్న సందేశం ఈ దినోత్సవం ద్వారా వ్యాపిస్తుంది తెలియజేశారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బి నాగరాజు సర్పంచ్ లక్ష్మీ నరసమ్మ, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఓబుళపతి మండల విఆర్ఓ సుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీ మైనార్టీ ఎస్ గాఫూర్ రెహమాన్ మాజీ సర్పంచ్ బి నాగరాజు ఎస్సీ సెల్ సభ్యులు ఎం పెద్ద సుబ్బయ్య వి వెంకటసుబ్బయ్య శివరామకృష్ణ అసిస్టెంట్ అనిత సర్వే మహాలక్ష్మి మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## సురక్షిత తాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యం- టిడిపి ఇంఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి

**- ఎండిపోతున్న పంటలకు నీరు అందించి కాపాడుతాం**

**- ఆగిపోయిన రోడ్ల పనులు పూర్తి చేస్తాం**

ప్రజాభూమి, వేంపల్లె






ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించడమే ప్రధాన లక్ష్యమని తెలుగుదేశం పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) అన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ సుజల ప్రవంతి వాటర్ ప్లాంట్ ని ఆయన ప్రారంభించారు. అనంతరం నీటి ఎద్దడి కారణంగా ఎండిపోతున్న తమలపాకు తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేంపల్లె పాపాగ్ని నదికి త్వరలోనే కృష్ణా జలాలు తీసుకు వస్తామని, నియోజక వర్గంలోని దాదాపు చెరువులకీ నీటితో నింపామని, మిగిలి ఉన్న చెరువులను నింపకుండా యుద్ధ ప్రాతిపదికన నందిపల్లి చెరువుకీ నీటితో నింపేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. దీంతో నందిపల్లి చెరువు నుంచి పాపాగ్ని నదికి నీటిని పారుదల చేస్తామన్నారు. పాపాగ్ని నదికి నీరు వస్తే త్రాగు, సాగునీటికి ఇబ్బంది ఉండదన్నారు. ఎండిపోతున్న పంటలకు నీరు అందించి కాపాడుతామని, అలాగే జరిగిన తమలపాకు తోటల నష్టాన్ని కలెక్టర్ కీ నివేదిక ఇచ్చి పరిహారం అందేలా ప్రయత్నం చేస్తామన్నారు. అంతేకాకుండా వేంపల్లె ప్రధాన రోడ్లు పూర్తి చేస్తామని, ఈ విషయాన్ని సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి కాంట్రాక్టర్ కు బిల్లులు చెల్లించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, సీనియర్ నేతలు మహమ్మద్ షబ్బీర్, బాలస్వామిరెడ్డి, జగన్నాథరెడ్డి, రామగంగిరెడ్డి, శేషారెడ్డి, పివి రమణ, ఎద్దుల కొండ్రాయుడు, తెలంగాణ వలి, నాయకులు బాలకృష్ణారెడ్డి, శివకృష్ణా రెడ్డి, వేమాకుమార్, మహమ్మద్, డక్కారమేష్, జబిబుల్లా, మడక శ్రీను, ఎడాల రామచంద్ర, భాస్కర్, డా.కరిముల్లా, ఫయాజ్, పీరా సాహెబ్, రాజానాయక్, ప్రసాద్ రెడ్డి, రాహుల్, దినేష్, జగదీష్, పవన్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు పి.సుష్మా, జనసేన నాయకులు డా.దాసరి రవిశంకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని వీడి 25 మంది బిజెపిలోకి చేరిక

ప్రజాభూమి, పులివెందుల



కాంగ్రెస్ పార్టీలో పులివెందుల అసెంబ్లీ కమిటీ సభ్యునిగా బాధ్యత నిర్వహిస్తున్న తిరుపాల్ రెడ్డి తన స్వగృహంలో గురువారం 25 మంది అనుచ రులతో కలిసి భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బిజెపిలో పార్టీలో చేరిన వారికి జిల్లా అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి వంగల శశి భూషణ్ రెడ్డి లు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశ విచ్ఛిన్నకర శక్తు లతో కలిసి ప్రయాణించాలనే ఆలోచనను ఖండిస్తున్నామన్నారు.అలానే దేశాన్ని అన్ని రంగాలలో ప్రగతి పథంలో నడిపిస్తున్న నరేంద్ర మోడీ ప్రజారం జక పాలనను ఆకర్షితులై పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మార్క్ ఫెడ్ డైరెక్టర్ శశిభూషణ్ రెడ్డి మాట్లాడుతూ భారత్ ను విశ్వ గురువుగా చేయాలనే మోడీ ఆశయాలు నచ్చి పార్టీలో చేరారని తెలి పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతి శాఖ కన్వీనర్ భాను ప్రకాష్, అసెంబ్లీ కన్వీనర్ మహేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మయ్య, చంద్రమోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు విజయ్, శ్రీరాములు, వాజ్పేయి, లక్ష్మీనారాయణ రెడ్డి, రాజశేఖర్,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మతమార్పిడి ప్రోత్సహించే విధంగా ఉన్న ఫ్లెక్సీలను తొలగించండి

### కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలో రింగురోడ్డు చుట్టూ మతమార్పిడిని ప్రోత్సహిస్తున్న ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారని వాటిని వెంటనే తొలగించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి, మార్క్ ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి బిజెపి నాయకులు తో కలిసి గురువారం కమిషనర్ రాముడుకు ఆయన కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో మతమార్పిడిని ప్రోత్సహించే విధంగా లక్షలు ఎక్కడంటే అక్కడ కడుతున్నారని వాటిని వెంటనే తొలగించాలని ఆయనను కోరారు. పర్మిష న్ లేకుండా ఏ విధంగా ఫ్లెక్సీలు కడతారని ఆయన ను అడిగారు. అలాగే పట్టణంలో కదిరి రోడ్డులో అనుమతులు లేకుండా చర్చి నిర్మిస్తున్నారని వాటిని కూడా వెంటనే తొలగించాలని ఆయనకు తెలిపారు. ఇందుకు స్పందించిన కమిషనర్ అనుమతుల్లేని ఫ్లెక్సీలను వెంటనే తొలగిస్తామని వారికి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృ తిక శాఖ కన్వీనర్ భాను ప్రకాష్, అసెంబ్లీ కన్వీనర్ మహేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మయ్య , విజయలక్ష్మి,చంద్రమోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## భారత దేశ విచ్ఛిన్నమే ఉగ్రవాదుల లక్ష్యం: ఆర్మీ ముసుగులోఉగ్రవాదుల దాడులు హేయమైన చర్య.బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం బిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిరూపంగా ఉన్న భారత్ ను విచ్ఛిన్నం చేసేందుకే ఉగ్రవాదులు కశ్మీర్ లో పర్యాటకుల పై విచక్షణ రహితంగా కాల్పులు జరిపారని, ఇది హేయమైన, పిరికి పందల చర్యని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఆందోళన వ్యక్తంచేశారుఉగ్రవాదు లు సృష్టించిన మారణకాండకు 28 మంది హిందువులు బలయ్యారని, ఇది చూసిన తరువాత ప్రతి ఒక్కరి గుండె బరువెక్కిందని ఆయన గద్గద స్వరంతో అన్నారుఈ దాడికి ప్రతిగా ఇండియన్ ఆర్మీ అంతకంతకూబదులు తీర్చుకుంటుందన్నారు. కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు అనంతరం అంతా ప్రశాంతంగా ఉందని, కాశ్మీర్‌ను అభివృద్ధి చేసేందుకు నరేంద్ర మోదీ ప్రభుత్వం అకుంఠిత దీక్షతో కృషి చేస్తోందన్నారు. ఇటువంటి తరుణంలో ఉగ్రవాదులు చొరబడి దాడులకు పాల్పడటం సభ్య సమాజం తలదించుకునే చర్యని అన్నారు.దొడ్డిదారిన వచ్చిన ఉగ్రవాదులు భద్రతా దళాల ముసుగులో కాల్పులు జరిపి దొంగదెబ్బతీశారని, వారు ఎదురుగా నిలబడి ఇండియన్ ఆర్మీని ఎదుర్కొనే దమ్ము లేదన్నారు. దాడులు చేసి ఉగ్రవాదులను అంతమొందించే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని బీజేపీ రాష్ట్రనాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి హెచ్చరించారు.

## వాసవి జాగృతి వారి సహకారంతో ఉచిత మెగాకంటి వైద్య శిబిరం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం స్థానిక పుల్లయ్య సత్రం నందు వాసవి జాగృతి క్లబ్ ఆధ్వర్యంలో శాంతిరాం కంటి హాస్పిటల్ కర్నూల్ వారి వారి సారథ్యంలో ఉచిత కంటి పరీక్షలు మరియు గుండెకు సంబంధిఁచిన పరీక్షలు నిర్వహిస్తు న్నామని ఈ సందర్భంగా వాసవి జాగృతి క్లబ్ ప్రెసిడెంట్ జి రేవతి అన్నారు.నిరుపేద వృద్ధులకు కంటి పరీక్షలు చేయించి అవసరమైతే ఆపరేషన్లు కూడా చేయిస్తామని గుండెకు సంబంధించి ఈసీజీ పరీక్షలు ఉచితంగానే పరీక్షలు చేస్తారని ఆమె అన్నారు నిరుపేద వృద్ధులకు తమ వంతు సహాయసహకారాలుఅందించాలని ఉద్దేశంతోఈకార్యక్రమం నిర్వ హిస్తున్నామని దూర ప్రాంతాలకు వెళ్లి ఆపరేషన్లుచేయించుకోవాలం టే చాలా ఇబ్బంది పడుతున్నారని అనే ఉద్దేశంతో ఈ మెగా ఉచిత కంటి పరీక్షలను నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు వాసవి జాగృతి ఆధ్వర్యంలో మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఆఫీసర్ తులసి స్వప్న ట్రెజరర్ మాకం భాస్కర్ ట్రెజరీ ప్రశాంతి పలువురు సభ్యులు పాల్గొన్నారు

## జమ్మూ కాశ్మీర్లో ఉగ్రదాడిని ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం జమ్ము కాశ్మీర్ లోని బైసారన్ దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదులు తెగబడి 28 మందిని కాల్చివేయడాని ఖండిస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మరియు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గమరియు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఇమ్మడి కాశీనాధ్ గారి ఆదేశాల మేరకు మార్కాపురం పట్టణం నందు జనసేన వీర మహిళలు పిన్నెబోయిన లక్ష్మీ రాజ్యం, పూజా లక్ష్మీ, వాసవి ప్రియా బాలబాయి ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, బెల్లంకొండ రామకృష్ణ, కంబం వెంకట రమణ, షఫీ, బట్టగిరి మురళిదర్ రెడ్డి, శివ సింగ్, నాగార్జున, పిచ్చయ్య, శ్రీను మరియు జనసేన వీర మహిళలు పాల్గొన్నారు.

## ఉగ్రవాద కాల్పుల్లో మరణించిన వారి ఆత్మ శాంతించాలని కొవ్వొత్తుల ర్యాలీ

ప్రజాభూమి, పులివెందుల



కాశ్మీర్ లోని పహల్గామ్ వద్ద అమాయక భారతీయ ప్రజలమీద ఉగ్రవాదులు జరిపిన ఉన్మాద కాల్పుల్లో 28 మంది ప్రజల దుర్మరణం పట్ల నిరసన తెలుపు తూ హిందూ జేఏసీ పిలుపు మేరకు పట్టణములో పాత ఆర్టిసి బస్టాండ్ నుండి పూలంగళ్ల సర్కిల్ వరకు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్రవాదం నశించాలి, పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీని కొనసా గింపజేశారు. ఈ సందర్భంగా హిందూ జేఏసీ నాయకులు మాట్లాడుతూ కాశ్మీర్ లో పహాల్గామ్ అమాయక భారతీయుల్ని కాల్చి చంపడం దారుణమన్నారు. ఉగ్రవాదులు చేస్తున్న కిరాతక చర్యలను ఖండిస్తున్నామన్నారు. అనంత రం మరణించిన వారికి పూలంగళ్ల సర్కిల్ వద్ద కొవ్వొత్తులు వెలిగించి వారి ఆత్మకు శాంతి చేకూరా లని మౌనం పాటించారు. ఈ ర్యాలీలో కుల, మత తేడా లేకుండా ,అన్ని రాజకీయ పార్టీల నాయకులు కొవ్వొత్తుల ర్యాలీని విజయవంతం చేశారు.

## రికార్డ్స్ లేని వాహనాలకై పోలీసులు విస్తృత తనిఖీ

ప్రజాభూమి, ముద్దనూరు



స్థానిక మేజర్ పంచాయతీలో గురువారం సీఐ దస్తగిరి ఆధ్వర్యంలో వివిధ మండలాల పోలీస్ ఉన్నత అధికారులు, వారికి సంబంధించిన పోలీసులు రికార్డ్స్ లేని వాహనాలపై విస్తృత తనిఖీ చేశారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, డి.ఎస్.పి వెంకటేశ్వరరావు ఆదేశానుసారం స్థానిక మేజర్ పంచాయతీలు ఎస్ వి గిరి, ఎల్ ఎం కాలనీలలో ( కార్డెన్ సర్చ్) చుట్టుముట్టి ముకమ్మడిగా తనిఖీలు నిర్వహించారు. 34 మోటార్ సైకిల్ వాహనాల సంబంధించిన యజమానులు సరియైన రికార్డ్స్ చూప నందున సీ జ్ చేసినట్లు సిఐ దస్తగిరి తెలిపారు. ఈ తనిఖీలో ఈ తనిఖీలు ఎర్రగుంట్ల సీఐ నరేష్ బాబు, కొండాపురం సీఐ మహమ్మద్ రఫీ, ఎస్సై ప్రతాపరెడ్డి, స్థానిక పోలీస్ స్టేషన్ సంబంధించిన ఏఎస్ఐలు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో శ్రీ చైతన్య ప్రభంజనం.

ప్రజా భూమి,చంద్రగిరి:

శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు ఎస్ ఎస్ సి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. బుధవారం విడుదల చేసిన 10 వ తరగతి ఫలితాల్లో యం .వెంకట నిఖిల్ 589ఎస్. సుదర్శన్ గుప్తా (588) ఎ- సంజన (586) ఎం. వెంకట అఖిల్ (585) డి. హర్షిత్ 583 మొదటి 5 స్థానాలలో నిలిచి మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించి తమకు సాటి లేరని నిరూపించారు. ప్రిన్సిపాల్ జమీల్ బాషా మాట్లాడుతూ 22 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారని 100 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఎంజిఎం సురేష్ విద్యార్థులకు హార్థిక శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ పురుషోత్తమ్, ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.







## ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలం ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, మహిళలకు మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని, విద్యార్థులను, నిరుద్యోగులను నిలువెత్తున మోసం చేసిన ప్రభు త్వం కూటమి ప్రభుత్వమని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన నివాసంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పులివెందు ల నియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాధా నంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేం దుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింప జేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అధోగతి పాలు అయిందన్నారు.ఎన్నికలలో ఇచ్చిన హామీల ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. ఉద్యోగాలు లేక యువత ఖాళీగాఉన్నారన్నారు. నిరుద్యోగ భృతి, అమ్మ ఒడి, ఉచిత బస్సు ప్రయాణం ఇలా అన్ని అబద్ధపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కూటమి ఇంతవరకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారన్నారు. అనంతరం ఆయన వారు ఇచ్చిన విన్నతులను స్వీకరించి వారి సమస్యలను నెరవేర్చేందుకుకృషి చేస్తామన్నారు.

## ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే పంచాయతీల విధి-జిల్లా పంచాయతీ అధికారి ఖాదర్ బాషా

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే పంచాయతీల విధి అని జిల్లా పంచాయతీ అధికారి ఖాదర్ బాషా వెల్లడించారు ఒంటిమిట్ట సచివాలయంలో గురువారం పంచాయతీ ఉప సర్పంచ్ అధ్యక్షతనజాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ గ్రామసభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి ఖాదర్ బాషా ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు ప్రజలకు మౌలిక సదుపాయాలైన తాగునీరు వీధిలైట్లు వీధులు శుభ్రం చేయడం వంటి విధులు పంచాయతీలు నిర్వహిస్తాయన్నారు పింఛన్లు వంటి ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందడమే గాక ఇంటి పన్నులు చెల్లించి గ్రామాల అభివృద్ధికి ప్రజలు సహకరించాలన్నారు ఒంటిమిట్ట కోదండ రాముని సన్నిధిలో ప్రజలు నివసించడం ఒక వరమన్నారు ఒంటిమిట్ట పంచాయతీ కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ 2010 ఏప్రిల్ 24 తేదీని అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ పంచాయతీరాజ్ దినోత్సవం గా ప్రకటించారు అన్నారు ఆనాటి నుండి పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీ గా వస్తుంది అన్నారు పంచాయతీ గ్రీన్ అంబాసిడర్లు అయినా పారిశుద్ధ కార్మికులను ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి సన్మానించి నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట పంచాయతీ ఉప సర్పంచ్ పసువులేటి భారతి ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు వైస్ చైర్మన్ కట్టా యానాదయ్య పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడి పిరికిపందల చర్య:సుబ్రహ్మణ్యం నాయుడు.

ప్రజా భూమి,చంద్రగిరి



కాశ్మీర్ లోయ ప్రకృతి అందాలకు నిలయం, మంగళవారం ఉగ్రవాదుల ఉన్మాద చర్యతో హృదయ విదారకంగా రక్తపు మడుగులలో అభాగ్యుల మరణాలతో ఆప్తుల అరణ్య రోదనలతో యావత్ భారతావని హృదయాలను కలిచి వేసిందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పల్లి నేని సుబ్రహ్మణ్యం నాయుడు ఓ ప్రకటనలో ఖండించారు.కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో మంగళవారం అభం శుభం ఎరుగని అమాయక పర్యాటకులపై హఠాత్తుగా ఉగ్రవాదులు దాడికి పాల్పడి విచక్షణారహితంగా కాల్పులు జరిపి పర్యాటకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదులను కేంద్ర ప్రభుత్వం 24 గంటలలో తగిన గుణపాఠం నేర్పబోతుందన్నారు. సైనిక దుస్తులలో వచ్చి మతం అడిగి మరీ మారణకాండకు దిగడం,భార్య కళ్ళ ముందే భర్తను కాల్చి చంపడం, హనీమూన్ వచ్చిన జంటలో భర్తను చంపడం, కుమార్తె చూస్తుండగా తండ్రిని చంపడం పిరికిపందల చర్య అన్నారు. విశాఖకు చెందిన చంద్రమౌళి చంపవద్దని వేడుకుంటూ ప్రాణ రక్షణ కోసం పారిపోతున్నా వెంటాడి కాల్చి చంపడం హృదయవిదారకమని పల్లినేని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం కాశ్మీర్ లో అమాయక పర్యాటకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదులను వదిలే ప్రసక్తే లేదని ఉగ్రవాదాన్ని ఉక్కు పాదంతో అణిచివేసే దిశగా కఠినమైన నిర్ణయం తీసుకొని ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా శిక్షిస్తుందని యావత్ భారతావని ఎదురుచూస్తుందన్నారు. కాశ్మీర్ లో ఉగ్రవాదుల చేతిలో అకాల మరణం చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని కల్పించాలని, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆయన భగవంతుని ప్రార్థించారు.

## పిల్లలు విద్యార్థి దశలోనే నైతిక విలువలు తెలుసుకోవాలి :ట్రైనీ ఐపీఎస్ బీ. హేమంత్

ప్రజా భూమి, రామచంద్రపురం



చిన్నతనం, విద్యార్థి దశనుంచే పిల్లలు నైతిక విలువలు తెలుసుకోని, పాటించాలని రామచంద్రపురం మండల ట్రైనీ ఐపీఎస్ బీ హేమంత్ అన్నారు. గురువారం మండలంలోని శ్రీ పద్మావళిపురం, గొల్లపల్లి గ్రామంలో పిల్లలు విద్యార్థుల కు నైతిక విలువలపై అవగాహన కల్పించి నీతి కథల పుస్తకాలు, బొమ్మల పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు చిన్న వయసు నుంచే మంచి చెడులు, ఆచారాలు సాంప్రదాయాలు వాటి విలువలు తెలియపరచాలని సూచించారు. నేటి పిల్లలే రేపటి భావితరాల పౌరులని వారి విలువలతోనే గ్రామానికి రాష్ట్రానికి దేశానికి ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని తెలి పారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు నిత్యావసర సరుకుల పంపిణీ

ప్రజాభూమి, పులివెందుల



సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాతృమూర్తి దివంగత సారెడ్డి నారాయణమ్మ ప్రథమ వర్ధంతిని పురస్క రించుకొని, పులివెందుల పట్టణం ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో, వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్ర మానికి గురువారం ముఖ్యఅతిథిగా పాల్గొన్న మానవతా సంస్థ చైర్మన్ కొండారెడ్డి తదితరులు, నారాయణమ్మ చిత్రపటానికి పూలమాలవేసి, ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషా లు మౌనం పాటించి, ఘన నివాళి అర్పించారు. అనంతరం సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సమకూర్చిన నిత్యావసర సరుకులను 30 మంది దివ్యాంగుల కుటుంబాలకు పంపిణీ చేశారు.ఈసందర్భంగా సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్ర సమరయోధుడైన తనతండ్రి సారెడ్డి అశ్వర్థ నారా యణరెడ్డి స్వాతంత్రోద్యమంలో జైలుశిక్ష అనుభవి స్తున్న కాలంలో, భర్తలేకపోయినా, అకుంఠిత ఆత్మవిశ్వాసంతో, అచంచలమైన దేశభక్తితో, తన తల్లి నారాయణమ్మ కష్టపడి పిల్లలను చదివించి విద్యాబుద్ధులు నేర్పి, ఉన్నతస్థాయికి చేర్చి, జీవితమంతా కుటుంబానికి అంకితంచేసి, 98 సంవత్సరాల వయసులో గతఏడాది ఏప్రిల్ 24న మరణించిందని, ఆమె స్మారకార్థం ప్రతియేటా అనాథలకు, విక లాంగులకు సమాజసేవా కార్యక్ర మాలు చేపడతామని ఆయన తెలిపారు.ఈ కార్య క్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి వెంకటసుబ్బ య్య, సునీల్, మానవతాసంస్థ సభ్యులు బండి హరిచంద్రారెడ్డి, విశ్రాంతఅధ్యాపకులు రామసుబ్బా రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, భగవద్గీత ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు పుల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులు బూసి రెడ్డి,వెంకటరామిరెడ్డి,సుబ్బారెడ్డి, పద్మావతి, అరుణమ్మ, టెలికం రిటైర్డ్ ఉద్యోగి అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ :వేలూరు రాజేంద్ర మాదిగ

ప్రజా భూమి, రామచంద్రపురం



ఎస్సీ షెడ్యూల్ కులాల వర్గీకరణ అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసిన సందర్భంగా పద్మ శ్రీ అవార్డు గ్రహీత మహాజన నేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు..తిరుపతి జిల్లా, రామచంద్ర పురం, నెత్తకుప్పం మాదిగపల్లి లో ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సంబరాలను నెల్లేపల్లి దేవరాజులు మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్వగ్రామంలో ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు వేలూరు రాజేంద్ర మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా లిమహాజన నేత, పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం, పుష్పాభిషేకం చేసి, మిఠాయిలు, స్వీట్స్ పంచి, బాణసంచా కాల్చడం జరిగింది. ఈ సందర్భంగా లిఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు వేలూరు లు మాట్లాడుతూ మహా జననేత మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాట ఫలితమే నేడు వర్గీకరణ జరిగిందని ఈ వర్గీకరణ అములుతో మాదిగ జాతి అమరవీరులకు అంకితం అవుతుందని కొనియాడారు ఎప్పటికీ మందకృష్ణ మాదిగకు యావత్ జాతి రుణపడి ఉంటుందని తెలిపారు. ఈ వర్గీకరణ అమలుతో షెడ్యూల్ కులాలలో ఎస్సి 59 ఉప కులాల ప్రజలకు మొత్తము 15 శాతము రిజర్వేషన్ ఉండగా అందులో వారి వారి జనాభా దామాస ప్రకారం పంపిణీ జరిగింది అన్ని ఎవరికీ ఎటువంటి నష్టం లేదని అందరికీ సమన్యాయం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా 70 సంవత్సరాల మాదిగలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడానికై 30 ఏళ్లు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పిఎస్ చేసిన పోరాటం, స్వాతంత్రోద్యమం తర్వాత అంతటి గొప్ప ఉద్యమంగా నిలిచిందని అభివర్ణించారు. ఎన్నో సామాజిక ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలుస్తున్న ఈ విజయం వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు తపన, ఇచ్చిన మాటకి కట్టుబడి ఉండాలనే నిజాయితీ, నిబద్ధత ఉందన్నారు. అలాగే ఈ దేశ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా ఒక కుల సంఘం పెట్టిన సమావేశంలో ప్రపంచం లోనే అత్యంత బలమైన నాయకుడుగా నిలిచిన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా రావడం, ఎస్సి వర్గీకరణ అంశమై సుప్రీంకోర్టులో వర్గీకరణ అండగా అఫిడవిట్ దాఖలు చేయడంతోనే సుప్రీం కోర్టులో గెలిచామని, అందుకు కర్త, కర్మ, క్రియగా వ్యవహరించిన మోడీనే కారణమని, ఎంతో గొప్ప మనసు మోడీ, చంద్రబాబులకు వుంది. కాబట్టే అత్యంత పేదవర్గాలకు ఇలా అండగా నిలిచారని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ అండగా నిలిచిన మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. ఈ స్ఫూర్తితో పేద వర్గాల కోసం ఆరోగ్యశ్రీ, వికలాంగుల, వృద్ధుల, వితంతువుల ఉద్యమాల వలె మరిన్ని ఉద్యమాలకు సిద్ధపడుతామని తెలిపారు. అదేవిధంగా మాదిగ యువత పిల్లలు మంచిగా చదువుకోవడం వలన మంచి భవిష్యత్తు పాటూ మంచి ఉద్యోగాలు వస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 11-12-124, Nawabpetcolony,3rd Division,Eluru - 534001.Andhra Pradesh and Published from D.NO. 11-12-124, Nawabpet colony, 3rd Division,Eluru - 534001, ANDHRA PRADESH. Editor :A.RAMAMOHANREDDY, Phone No. Cell : 9502116677